RNI NO. TELTEL/2022/83470

manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :158 | ఆదివారం 25 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## చిన్నారిని బురద నీటిలో ముంచి చంపిన మేనమామ..!

-చితకబాదిన గ్రామస్తులు

దుబ్బాక, ఫిబ్రవరి 24, మనసాక్షి :



మతిస్థిమితం లేని వ్యక్తి తనమేనకోడల్ని బురద నీళ్లలో ముంచి చంపిన సంఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మందపల్లి గ్రామానికి చెందిన పిట్టలు పట్టే కులస్తులు మామిడి తోటలు పట్టుకునేందుకు గత కొన్ని రోజుల క్రితం బద్దిపెడుగ గ్రామానికి వచ్చి వేముల శ్రీధర్ రెడ్డి కి చెందిన మామిడి తోటలో నివాసం ఉంటున్నారు. అదే మామిడి తోటను మామిడి పండ్ల కోసం లీజుకు తీస్తున్నారు. బాలిక ఆడుకుంటుండగా మేనమామ శ్రీను నాటు వేసిన మడిలో నీ బురద నీటిలో ముంచడంతో ఊపిరాడక గుజరాతి రాజు సంతోష కూతురైన శిరీష 4 మృతి చెందింది. దీంతో గ్రామస్తులు అతనిని చితకబాది చేతులు కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు. కాలయ శ్రీనుకు సరిగా మతిస్థిమితం లేదని గ్రామస్తులు తెలిపారు. అక్కడికి చేరుకున్న రాజగోపాల్పేట పోలీస్ స్టేషన్ ఎస్సై భాస్కర్ రెడ్డి అతని అదుపులోకి తీసుకున్నారు..

## భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలపాలన్నదే మోడీ దార్శనికత

### బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ



**హైదరాబాద్,మనసాక్షి:** వివిధ రంగా ల్లో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగా మిగా నిలపాలన్న ప్రధాని నరేంద్ర మోడీ దార్శనికతను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ వ్యక్తం చేశారు. కులం, మతం లేదా వర్గా లకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి , సంక్షేమాన్ని పెంపొం దించడానికి మోడీ నిబద్ధతను మీడియాకు ఒక ప్రకటనలో అరుణ వెల్లడించారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో పారిశ్రామిక వృద్ధి , వ్యాక్సిన్ ఉత్పత్తిలో భారతదేశం యొక్క పురోగతిని హైలైట్ చేస్తూ, ఆర్థిక సమతుల్యత , వృద్ధిని నడిపించడంలో మోడీ నాయకత్వాన్ని అరుణ ప్రశంసించారు. ఇటీవలి బడ్జెట్‌లో పాలమూరు యూనివర్శిటీకి 20 కోట్లు మంజూరు చేయడంతో పాటు తెలంగాణ అభివృద్ధికి 10 లక్షల కోట్లతో సహా కేంద్ర ప్రభుత్వం గణనీయమైన పెట్టుబడులను ఆమె నొక్కిచెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు, ప్రాజెక్టు డిజైన్లలో మార్పులు చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతోందని అరుణ విమర్శించారు. సమర్థవంతమైన అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పారదర్శకత, సహకారం ఉండాలని ఆమె కోరారు. షాద్ నగర్‌లోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలని, దాని పురోగతి , సాగునీటి ప్రణాళికలపై స్పష్టత ఇవ్వాలని అరుణ డిమాండ్ చేశారు. పాలమూరు అభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన ఆమె, ప్రాజెక్టు కాంట్రాక్టుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపకపోవడాన్ని ప్రశ్నించారు.

# ధరణి లోపాలకు చెక్

### సరైన సూచనలను పరిగణనలోకి తీసుకోండి

### పెండింగ్ దరఖాస్తుల పరిష్కరించండి

### రాష్ట్రవ్యాప్తంగా 2.45 లక్షల పెండింగ్ కేసులు

### అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు

### ధరణిపై సీఎం రేవంత్ రివ్యూ సమావేశం

### ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయి

### ముఖ్యమంత్రికి ధరణి కమిటీ నివేదిక



*తహసీల్దారు కార్యాలయాల్లోనే ధరణి సమస్యల పరిష్కారం*

*ధరణి పోర్టల్ బిడ్ దక్కించుకున్న సంస్థ తన ఇష్టానుసారం పేర్లను.. ఏకంగా కంపెనీలను మార్చితే అప్పటి ప్రభుత్వం ఎలా అంగీకరించింది?*

*భూముల రికార్డుల డేటాను ఎవరికి పడితే వారికి, విదేశీ కంపెనీలకు అప్పగించే నిబంధనలు ఉన్నాయా?*

**హైదరాబాద్,మనసాక్షి:** ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బి.మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. అప్పుడు కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా

మిగతా 2లో

## టీఎస్పీఎస్సీ

### గ్రూప్ 1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

2 లో

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

### భక్తులతో నిండిన ట్రాక్టర్ ట్రాలీ బోల్తా

### 7మంది చిన్నారులు సహా 15 మంది మృతి

2 లో

# వనంలోకి దేవతలు

నేటివరకు భక్తులు వస్‌ఊతనే ఉంటారు

అధికారులు కూడా ఇక్కడే ఉంటారు

తక్కువ సమయంలో విజయవంతం చేశాం

మీడియా సమావేశంలో మంత్రి సీతక్క



2 లో

# ఢిల్లీ శివారులోనే రైతుల మకాం

## వంటావార్పూ అక్కడే



**న్యూఢిల్లీ,మనసాక్షి:**దేశ రాజధాని ఢిల్లీలో రైతుల ఆందోళన కొనసాగుతున్నది. తమ డిమాండ్లు నెరవేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని రైతులు తెగేసి చెబుతున్నారు.

ఈ మేరకు ఢిల్లీ, పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోనే వారు మకాం వేశారు. కావాల్సిన సరుకు సరంజామా అంతా వెంట తెచ్చుకుని బార్డర్‌లో తిష్టవేశారు. అక్కడే వండుకుతిని గుడారాల్లో తలదాచుకుంటున్నారు.తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, గత ఆందోళనల సందర్భంగా తమపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని రైతులు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. రైతుల డిమాండ్లపై చర్చకు సిద్ధమంటూనే ప్రభుత్వం తాత్సారం చేస్తూ వస్తున్నది. గతంలోలా రైతులు రాజధానిలోకి చొచ్చుకురాకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. పంజాబ్-హర్యానా నడుమగల శంభు సరిహద్దులో రైతులు వాహనాలపైనే వంట చేసుకుంటున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

## కాంగ్రెస్ గూటికి డిప్యూటీ మేయర్ శ్రీలత

### బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా



**హైదరాబాద్, మనసాక్షి:** జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆ పార్టీకి.. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. బీఆర్ఎస్ నాయకులు వరుసగా పార్టీని వీడటం గమనార్హం. ఫిబ్రవరి 13న తార్నాక డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసింది. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌తో అసంతృప్తిగా ఉన్న డిప్యూటీ మేయర్ శ్రీలత రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆ పార్టీలోకి చేరనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేతలకు రాజీనామ సమర్పించినట్లు తెలుసుంది. శ్రీలతతో పాటు బీఆర్ఎస్ నాయకులు మరో ఆరు మంది కాంగ్రెస్‌లోకి చేరనునట్లు సమాచారం .లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపునుంచి బరిలో నిలిచేందుకు శ్రీలత సిద్ధమైనట్లు సమాచారం. అందులో భాగంగానే సికింద్రాబాద్ టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తున్నపట్టికీ.. దీనిపై ఎలాంటి స్పష్టత రాలేదు. భవిష్యత్తులో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

### 94 టిడిపి,24 జనసేన అభ్యర్థులకు చోటు

### జనసేనకు 3 లోక్‌సభ స్థానాల కేటాయింపు

### యువత,మహిళలకు పెద్దపీట వేసిన టిడిపి

# టిడిపి,జనసేన తొలిజాబితా విడుదల



**అమరావతి,మనసాక్షి:** తెలుగుదేశం, జనసేన పార్టీ ల తరపున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తొలి విడతగా 94 చోట్ల పోటీ చేసే తెదేపా అభ్యర్థుల పేర్లను చంద్రబాబు వెల్లడించారు. పొత్తులో భాగంగా జనసేన 24 అసెంబ్లీ స్థానాలు, 3 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ ప్రకటించారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తుండగా, జనసేన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి బరిలో నిలబడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి విడుదల చేససిన తొలి విడత అభ్యర్థుల జాబితాలో చాలా విశేషాలు ఉన్నాయంటున్నాయి ఆపార్టీ వర్గాలు. ఇందులో టీడీపీ 94 మందికి ఈ లిస్ట్‌లో చోటు కల్పించగా... 24 స్థానాల్లో పోటీ చేయబోతున్న జనసేన కేవలం ఐదుగురు పేర్లు మాత్రమే వెల్లడించింది. మిగతా వారి వివరాలు త్వరాలనే చెబుతామంటున్నారు పవన్ కల్యాణ్. 94 మందితో కూడిన టీడీపీ మొదటి జాబితా పరిశీలిస్తే జాగ్రత్తగా జాబితా విడుదల చేసినట్టు చెబుతున్నారు. అన్ని సామాజిక వర్గాలకు, గతంలో హామీ ఇచ్చినట్టు యువతకు కూడాచోటు కల్పించారు. మహిళలకు తగిన స్థాయిలో స్థానం ఇచ్చారు. టీడీపీ

మిగతా 2లో

# టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

**హైదరాబాద్,మనసాక్షి:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ 2024 దరఖాస్తు ప్రక్రియను ప్రారంభమైంది. తెలంగాణ పీఎస్‌సీ ప్రిలిమినరీ పరీక్ష 2024 మే, జూన్‌లో జరిగే అవకాశం ఉంది. టీఎస్పీఎస్సీ ప్రిలిమినరీ ఎగ్జామ్ 2024 కోసం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ రిక్రూట్‌మెంట్ పరీక్ష కోసం దరఖాస్తు ప్రక్రియను కమిషన్ ప్రారంభించింది.డిప్యూటీ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారితో సహా మొత్తం 563 ఖాళీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులకు అభ్యర్థులందరూ అప్లికేషన్ ఫీజు రూ.200 చెల్లించాలి. పరీక్ష ఫీజు కాకుండా రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగ దరఖాస్తుదారులందరికీ పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుంది. 26 ఏప్రిల్ 2022 తేదీ నోటిఫికేషన్ నంబర్ 04/2022 కోసం గతంలో దరఖాస్తు చేసిన, ఫీజు చెల్లించిన అభ్యర్థులు ఈ నోటిఫికేషన్ కోసం మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు.టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష 2024 ఎంపిక ప్రక్రియలో మూడు రౌండ్‌లు ఉంటుంది. ఇందులో ప్రీ, మెయిన్స్, డాక్యుమెంట్‌ల వెరిఫికేషన్ రౌండ్స్ ఉంటాయి. టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలో ఒక పేపర్ ఉంటుంది, దీనిలో 150 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తొలగిస్తారు. ప్రిలిమినరీ పరీక్ష 2.5 గంటలు, ప్రధాన పరీక్ష పేపర్ 3 గంటల పాటు ఉంటుంది.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

**కాస్‌గంజ్ ,మనసాక్షి:**ఉత్తరప్రదేశ్‌లోని కాస్‌గంజ్ జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. పాటియాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దర్యాగంజ్‌లోని చెరువులో భక్తులతో నిండిన ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 7 మంది చిన్నారులు సహా 15 మంది మరణించారు. ట్రాక్టర్ ట్రాలీలో 30 మందికి పైగా భక్తులు ప్రయాణిస్తున్నారు. ఈ భక్తులందరూ మాఘ పౌర్ణమి సందర్భంగా కదర్‌గంజ్ ఘాట్‌లో గంగాస్నానం చేసి తిరిగి వస్తున్నారు. ట్రాక్టర్ ట్రాలీ ఒక్కసారిగా బోల్తా పడడంతో పెను ప్రమాదం జరిగింది. ఘటన అనంతరం డీఎం, ఎస్పీ సహా సీనియర్ పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. పోలీసులు, స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను జిల్లా సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రమాద స్థలం నుంచి మృతదేహాలను బయటకు తీశారు. సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద ఘటనపై ప్రత్యక్ష సాక్షులు మాట్లాడుతూ.. ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడడంతో ఒక్కసారిగా అరుపులు వినిపించాయి. ట్రాలీలో ప్రయాణిస్తున్న వారిలో ఎక్కువగా మహిళలు, పిల్లలున్నారు.మృతుల్లో 8 మంది మహిళలు, 7 మంది చిన్నారులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను తొలుత జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కొంత మంది భక్తుల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని మరో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన తర్వాత బాధితుల కుటుంబ సభ్యులు రోదనలతో మిన్నంటాయి.కస్గంజ్ రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే క్షతగాత్రులకు తగు చికిత్స అందించాలని జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. కస్గంజ్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత హృదయ విదారకరమని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతిని చెప్పారు. క్షతగాత్రులందరికీ ఉచిత వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగం అధికారులను ఆదేశించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని శ్రీరాముడిని ప్రార్థిస్తున్నానని సీఎం యోగి చెప్పారు.ట్రాక్టర్ ట్రాలీలో 30 మంది ప్రయాణిస్తున్నట్లు కస్గంజ్ డీఎం సుధా వర్మ తెలిపారు. 15 మంది చనిపోయారు. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. మరికొంత మంది చెరువులో చిక్కుకుపోయి ఉంటారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకోసం ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున ప్రభుత్వం పరిహారం ప్రకటించింది.

# ఇందిరమ్మ రాజ్యం అంటే దాడులా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణలు

**హైదరాబాద్,మనసాక్షి:**తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుంది అని కాంగ్రెస్ చెప్తోందని, నిజంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలు, ఎదురిస్తే కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మండిపడ్డారు. ఆయన శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'జర్నలిస్ట్ శంకర్‌పైన దాడి చేసి హత్య చేసే ప్రయత్నం చేశారు. సాయి రామ్ రెడ్డి హస్తినాపురం కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కి చెందిన అనుచరుడు. పథకం ప్రకారం శంకర్‌ను చంపాలని చూశారు. గొడవపడినట్టు ఇద్దరు మహిళలను పెట్టి పథకం ప్రకారం చేశారు. పాశవికంగా శంకర్‌పై దాడి జరిగింది. ఈ దాడిని అందరూ ఖండించాలి. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?. అక్షరంతో ప్రశ్నిస్తే అయుధంతో దాడులు చేస్తారా?. హత్యలు చేయటమే ఇందిరమ్మ రాజ్యమా?'అని బాల్క సుమన్ ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన లాగా లేదు, ప్రతీకారంతో జరుగుతున్న పాలన లాగా కనిపిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రమేయం లేకుండా తెలంగాణ వచ్చిందనే ప్రతీకారం ఉన్నట్టు ఉంది. అనేక మందిపై కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజలు ఇలాంటి దాడులు గమనించాలి. ప్రజలకు సుపరిపాలన అందించే ఉద్దేశ్యం లేదు. ఇలాంటి దాడులను ఖండిస్తున్నాం'అని క్రాంతి మండిపడ్డారు.

# కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి

**రాయ్‌పుర్,మనసాక్షి:**కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపులకు కేరాఫ్ అని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశాభివృద్ధి ఆ పార్టీ అజెండాలోనే లేదని తూర్పారబట్టారు. ఆ పార్టీ విధానాల్లో మార్పు రాలేదన్నారు. విక్షిత్ భారత్, విక్షిత్ ఛత్తీస్‌గఢ్ కార్యక్రమంలో భాగంగా మోదీ రాయ్‌పుర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.34,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్లు కాంగ్రెస్ పాలించింది. ఆ పార్టీ దృష్టి ఎప్పుడూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంపైనే ఉండేది. దేశ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకులకు పట్టింపు లేదు. కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికీ కాంగ్రెస్ దశ, దిశ మారలేదు. బంధుప్రీతి, అవినీతి, అలకలు, బుజ్జగింపులు ఇవి తప్పా వేరే విషయంపై ఆలోచించదు. కాంగ్రెస్ నేతలు వారి కుమారులు, కుమార్తెల రాజకీయ భవిష్యత్తును రూపొందించడంలో బిజీగా ఉన్నారు. పేద ప్రజల కుమారులు, కుమార్తెల గురించి వారు ఎప్పుడూ

ఆలోచించరు. దేశ ప్రజలంతా మోదీ కుటుంబ సభ్యులు. అందుకే దేశ అభివృద్ధి గురించే నేను, మా పార్టీ నేతలు మాట్లాడుతుంటారు. పేదలు, యువత, మహిళా సాధికారతతోనే అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పథకాన్ని నిలిపేసింది. మా ప్రభుత్వం ఆ పనుల్ని వేగవంతం చేసింది' అని మోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్, మంత్రులు పాల్గొన్నారు.

# వనంలోకి దేవతలు

**ములుగు,మనసాక్షి:** మేడారం మహా జాతర విజయవంతమైంది. నాలుగు రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం జాతర ముగియ నుండడంతో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తక్కువ సమయంలోనే జాతరకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. శుక్రవారం వరకు 10వేల బస్ ట్రిప్పులు నడిచాయి. గుండె సమస్యతో వృద్ధురాలు, మరో యువతి జాతరలో మృత్యువాత పడ్డారని, మద్యం సేవించి జంపన్న వాగులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు వివరాలను వెల్లడించారు. చిన్నచిన్న ఘటనలు మినహా జాతర విజయవంతమైందన్నారు. అమ్మవార్ల వన ప్రవేశం కాసేపట్లో జరుగనుంది. వనప్రవేశం పూర్తయినా భక్తుల రద్దీ కొనసాగుతుందని చెప్పారు. ఆదివారం వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వివరించారు. 4వేల మంది పారిశుధ్య సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జాతరకు నిధులిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, క్యాబినెట్ మంత్రులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజుల్లో దాదాపు కోటి మందికి పైగా భక్తులు సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారని అంచనా. తెలంగాణ గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మను దర్శించుకుని నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు దాదాపు 20 లక్షల మంది భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోనున్నారని భావిస్తున్నారు. అడవి బిడ్డల జాతరలో అన్నీ తానై నిర్వహించిన మంత్రి సీతక్క జాతర సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. చివరిరోజు సమ్మక్క, సారలమ్మలు వన ప్రవేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే వెల్లువలా తరలివచ్చి, భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గంటల తరబడి క్యూలో నిలబడి మరీ అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. పసుపు, కుంకుమ, ఒడిబియ్యం, నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకురావడంతో మేడారంలో మహాజాతర ప్రధాన ఘట్టం ఆవిష్కృతమవుతుంది. ములుగు జిల్లా మేడారానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోని చిన్న ఆలయంలో ప్రతిష్టించిన సారలమ్మను జాతరలో మొదటి రోజు సాయంత్రం మేడారంలోని గద్దె వద్దకు చేరుస్తారు. మధ్యాహ్నమే కన్నెపల్లికి చేరుకున్న వడ్డెలు రెండు గంటల పాటు పూజలు చేస్తారు. కన్నెపల్లి గ్రామ ఆడపడుచులు హారతులు ఇచ్చి అమ్మవారిని మేడారానికి సాగనంపుతారు.

# ధరణి లోపాలకు చెక్



ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవిన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాద్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది. లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవిన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్ వో ఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని సీఎం చెప్పారు. సమస్యలను

మరింత లోతుగా అధ్యయనం చేయాలని, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. భూముల రికార్డులపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా ఉండాలని సీఎం కమిటీ సభ్యులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని చెప్పారు.

అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

# టిడిపి,జనసేన తొలిజాబితా విడుదల

23 మంది కొత్తవారికి పోటీ చేసే అవకాశం కల్పించింది. చాలా వేదికలపై యువత చోటు కల్పిస్తామని చంద్రబాబుతోపాటు లోకేష్ కూడా చెప్పారు. ఈసారి రాజకీయం మనదేనంటూ యువతను ప్రోత్సహించారు. అన్నట్టుగానే ప్రస్తుతం విడుల చేసిన జాబితాలో 23 మందికి స్థానం కల్పించారు. ఈ జాబితాలో 25 నుంచి 35 ఏళ్లు ఉన్న వాళ్లు ఇద్దరు ఉన్నారు. 36 నుంచి 45 మధ్య వయసు కలిపిన నేతలు 22 మంది ఉన్నారు. 46 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న వాళ్లు 55 మందికి చోటు దొరికింది. 60 ఏళ్లకు పైబడిన వాళ్ల సంఖ్య 20గా ఉంది.

మొదటి జాబితాలో ప్రకటించిన లిస్ట్‌లో 13 మంది మహిళలకు చోటు దక్కింది. ఈ జాబితాలో పీజీలు చదివిన వారు 28 మంది ఉంటే... డిగ్రీ చదివిన వాళ్లు 50 మంది ఉన్నారు. డాక్టర్లు ముగ్గురు, పీహెచ్‌డీలు చేసిన వాళ్లు ఇద్దరు. ఒకరు ఐఏఎస్ ఆఫీసర్ ఉన్నారు. ఈ జాబితా తయారీలో చాలా అధునాతనమైన పద్ధతులను ఉపయోగించి అభ్యర్థులను ఎంపిక చేశామంటున్నారు చంద్రబాబు. కోటీ 3 లక్షల 33 వేల మందికిపైగా ప్రజల అభిప్రాయాలు తీసుకొని అభ్యర్థుల వడపోత జరిగిందన్నారు.



## జనసేన అభ్యర్థులు..

- నెల్లిమర్ల- లోకం మాధవి
- అనకాపల్లి- కొణతాల రామకృష్ణ
- రాజానగరం- బత్తుల బలరామకృష్ణ
- కాకినాడ రూరల్- పంతం నానాజీ
- తెనాలి- నాదెండ్ల మనోహర్

**తెదేపా అభ్యర్థుల జాబితా..**

- ఇచ్ఛాపురం- బెందాళం అశోక్
- టెక్కలి-అచ్చెన్నాయుడు
- ఆమదాలవలస-కూన రవికుమార్
- రాజాం-కోండ్రు మురళి
- కురుపాం - తొయ్యక జగదీశ్వరి
- పార్వతీపురం - విజయ్ బోనెల
- సాలూరు - గుమ్మడి సంధ్యారాణి
- బొబ్బిలి-ఆర్ఎస్‌వీకేకే రంగారావు (బేబి నాయన)
- గజపతినగరం - కొండపల్లి శ్రీనివాస్
- విజయనగరం - అదితి గజపతిరాజు
- విశాఖ ఈస్ట్ - వెలగపూడి రామకృష్ణబాబు
- విశాఖ వెస్ట్ - పీజీవీఆర్ నాయుడు
- అరకు - సియ్యారి దొన్ను దొర
- పాయకరావుపేట - వంగలపూడి అనిత
- నర్సీపట్నం - చింతకాయల అయ్యన్నపాత్రుడు
- తుని-యనమల దివ్య
- పెద్దాపురం - నిమ్మకాయల చినరాజప్ప
- అనపర్తి - నల్లిమిల్లి రామకృష్ణ రెడ్డి
- ముమ్మిడివరం - దాట్ల సుబ్బరాజు
- పి.గన్నవరం - రాజేశ్ కుమార్
- కొత్తపేట - బండారు సత్యానంద రావు
- మండపేట - జోగేశ్వరరావు
- రాజమండ్రి సిటీ - ఆదిరెడ్డి వాసు
- జగ్గంపేట - జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ)
- ఆచంట - పితాని సత్యనారాయణ
- పాలకొల్లు - నిమ్మల రామానాయుడు
- ఉండి - మంతెన రామరాజు
- తణుకు - అరిమిల్లి రాధాకృష్ణ
- ఏలూరు - బడేటి రాధాకృష్ణ
- చింతలపూడి - సోంగ రోషన్
- తిరువూరు - కొలికపూడి శ్రీనివాస్
- నూజివీడు - కొలుసు పార్థసారథి
- గన్నవరం - యార్లగడ్డ వెంకట్రావు
- గుడివాడ - వెనిగండ్ల రాము
- పెడన - కాగిత కృష్ణ ప్రసాద్
- మచిలీపట్నం - కొల్లు రవీంద్ర
- పామర్రు - వర్ల కుమార రాజ
- విజయవాడ సెంట్రల్ - బోండ ఉమ
- విజయవాడ ఈస్ట్ - గద్దె రామ్మోహన రావు
- నందిగామ - తంగిరాల సౌమ్య
- జగ్గయ్యపేట - శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య
- తాడికొండ - తెనాలి శ్రవణ్ కుమార్
- మంగళగిరి - నారా లోకేశ్
- పొన్నూరు - ధూళిపాళ్ల నరేంద్ర
- వేమూరు(ఎస్సీ) - నక్కా ఆనంద్‌బాబు
- రేపల్లె - అనగాని సత్యప్రసాద్
- బాపట్ల - వి.నరేంద్ర వర్మ
- ప్రత్తిపాడు(ఎస్సీ) - బూర్ల రామాంజినేయులు
- చిలకలూరిపేట - ప్రత్తిపాటి పుల్లారావు
- సత్తెనపల్లి - కన్నా లక్ష్మీనారాయణ
- వినుకొండ - జీవీ ఆంజనేయులు
- మాచర్ల - జూలకంటి బ్రహ్మానందరెడ్డి
- యర్రగొండపాలెం (ఎస్సీ) - గూడూరి ఎరిక్సన్ బాబు
- పర్చూరు - ఏలూరి సాంబశివరావు
- అద్దంకి - గొట్టిపాటి రవికుమార్
- సంతనూతలపాడు (ఎస్సీ) - బొమ్మాజి నిరంజన్ విజయ్‌కుమార్
- ఒంగోలు - దామచర్ల జనార్దనరావు
- కొండపి - డోలా బాల వీరాంజనేయస్వామి
- కనిగిరి - ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
- కావలి - కావ్య కృష్ణారెడ్డి
- నెల్లూరు సిటీ - పి. నారాయణ
- నెల్లూరు రూరల్ - కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
- గూడూరు (ఎస్సీ) - పాశం సునీల్‌కుమార్
- సూళ్లూరుపేట (ఎస్సీ) - నెలవేల విజయశ్రీ
- ఉదయగిరి - కాకర్ల సురేశ్
- కడప - మాధవిరెడ్డి
- రాయచోటి - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- పులివెందుల- మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి
- మైదుకూరు - పుట్టా సుధాకర్ యాదవ్
- ఆళ్లగడ్డ - భూమా అఖిలప్రియ
- శ్రీశైలం - బుడ్డా రాజశేఖర్‌రెడ్డి
- కర్నూలు - టీజీ భరత్
- పాణ్యం - గౌరు చరితా రెడ్డి
- నంద్యాల - ఎన్ఎండీ ఫరూక్
- బనగానపల్లి - బీసీ జనార్దనరెడ్డి
- డోన్ - కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి
- పత్తికొండ - కేఈ శ్యాంబాబు
- కోడుమూరు - బొగ్గుల దస్తగిరి
- రాయదుర్గం - కాలవ శ్రీనివాసులు
- ఉరవకొండ - పయ్యావుల కేశవ్
- తాడిపత్రి - జేసీ అస్మిత్ రెడ్డి
- శింగనమల (ఎస్సీ) - బండారు శ్రావణి శ్రీ
- కల్యాణదుర్గం - అమిలినేని సురేంద్రబాబు
- రాప్తాడు - పరిటాల సునీత
- మడకశిర (ఎస్సీ) - ఎం.ఈ. సునీల్‌కుమార్
- హిందూపురం - నందమూరి బాలకృష్ణ
- పెనుకొండ - సవిత
- తంబళ్లపల్లె - జయచంద్రారెడ్డి
- పీలేరు - నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి
- నగరి - గాలి భానుప్రకాశ్
- గంగాధర నెల్లూరు (ఎస్సీ) - డాక్టర్ వీఎం. థామస్
- చిత్తూరు - గురజాల జగన్ మోహన్
- పలమనేరు - ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి
- కుప్పం - నారా చంద్రబాబు నాయుడు

# అమరావతిపై ఇక దాగుడుమూతల తగవు

**అమరావతి,మనసాక్షి:** అమరాతి విషయంలో సిఎం జగన్ తప్పటడుగులు వేశారని కోర్టులు, కేంద్రం చెప్పినా జగన్ ప్రభుత్వం మాత్రం తప్పుదిద్దుకునే ప్రయత్నాల్లో లేదు. విశాఖ రాజధాని అని చెబుతున్నవారు మూడేళ్ల క్రితమే ఆ పని చేసివున్నా ఈ పాటికి ఎపికి ఓ రాజధాని అనేది ఉండేది. విశాఖను కూడా రాజధాని చేసుకుంటే అడ్డుకునే వారు ఉండేవారు కాదు. కానీ మూడు రాజధానుల పేరుతో ఆడిన నాటకాలు ఎపి పురోభివృద్దిని దెబ్బతీసాయి. రాజధాని అన్నది లేకుండా చేశాయి. అందుకే దానిని సరిదిద్దు కోవాలని వివిధ పార్టీల నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇంకా దీనిని కొనసాగించడం వల్ల లాభం లేదన్న విషయం గత నాలుగేళ్లుగా అయినా సిఎం జగన్‌కు అర్థం అయివుండాలని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానులతో ప్రజలను గందరగోళంలోకి నెట్టేశారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా రాజధాని అమరావతి నిర్మాణానికి దోహదపడి ఉంటే బాగుండేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఎన్నికల వేళ దీనిపై ప్రజలు నిలదీయాలని అన్నారు. ఈ విషయాన్ని తేలికగా తీసుకోవద్దన్నారు. రాజధాని లేని రాజ్యం లాగా ఆంధ్రపద్రేవ్ కొనసాగడం ఎంతమాత్రం సరికాదన్నారు. గత ప్రభుత్వంపై కక్షతో ఇలాంటి కీలక విషయంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల భవిష్యత్‌ను అంధకారంలో పడేశాయని అన్నారు. అమరావతి కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. అమరావతి

రాజధాని కోసం కేంద్రంతో పోరాడాలని కాంగ్రెస్ నేతలు వైఎస్ షర్మిల, తులసిరెడ్డిలు కూడా డిమాండ్ చేశారు. తాము అమరావతికి కట్టుబడి ఉంటామని అన్నారు. అమరావతిని పక్కన పెట్టడంతో ఎపికి పెట్టుబడులు వెనక్కి పోయాయని టిడిపి నేతలు ధూళిపాళ్ల నరేంద్ర, ప్రత్తిపాటి పుల్లారావులు అన్నారు. రైతుల ఆందోళనతో జై అమరావతి నినాదం హోరెత్తింది.. అమరావతే తమ అంతిమ లక్ష్యం అంటూ అక్కడి రైతులు, మహిళలు, కూలీలు ఉద్యమ పిడికిలి బిగించారు. ఎన్ని అవమానాలు ఎదురైనా.. అడ్డంకులు కల్పించినా.. కేసులు పెట్టినా అడుగులు వెనకకు పడవంటూ తెగేసి చెప్పారు. రైతులు, మహిళలు దీక్ష చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని నినదించారు. ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలన్న డిమాండ్‌తో ఉద్యమిస్తున్న రైతులు, మహిళలు అదే పట్టుదల కొనసాగిస్తున్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క





**నలగొండ, ఫిబ్రవరి 24, మన సాక్షి:**

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ,ప్రణాళిక, ఎనర్జీ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం అయన నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 4000 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తం కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన,ఎస్ పి చందన దీప్తి,రాష్ట్ర ట్రాన్స్కో, జెన్కోసి ఎం డి రిజివి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా ట్రాన్స్కో ,జన్కో సీఎండి రిజిబి ఆధ్వర్యంలో జెన్కో అధికారులు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పూర్తి చేయడంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల సహకారం ఎంతో ఉందని అన్నారు. థర్మల్ పవర్ స్టేషన్ ను త్వరితగతిన పూర్తి చేయటంపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టుల పూర్తిపై దృష్టి పెట్టిందని, నేరుగా థర్మల్ పవర్ స్టేషన్ సందర్శించి పనుల పురోగతిని తెలుసుకొని సాధ్యమైనంత త్వరగా వినియోగం లోకి తీసుకువచ్చేందుకు ప్రాజెక్టును సందర్శించినట్లు ఆయన వెల్లడించారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పూర్తికిగాను ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ ,సహకారాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, విధాన నిర్ణయాల కై అవసరమైతే బోర్డు మీటింగ్ ఏర్పాటు చేయాలని ,అంతేకాక అంతర్గత సమన్వయం కోసం పూర్తిస్థాయిలో పనిచేసేలా ఒక అధికారిని ఏర్పాటు చేసుకోవాలని, అదే సమయంలో ప్రజాప్రతినిధుల సహకారాన్ని సైతం తీసుకోవాలని అన్నారు. ప్రాజెక్టు వ్యయం మరింత పెరగకుండా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని, ఇందుకు బీహెచ్ఈఎల్ అధికారులు సైతం సహకరించాలని, ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఏవైనా అవసరమైన సామాగ్రి తదితరాలను ఇచ్చేందుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సమీక్ష సందర్భంగా ప్రాజెక్టు వివిధ దశలు,ప్రాజెక్టు వ్యయం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్షలో పాల్గొంటూ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి, జెన్కో డైరెక్టర్ అజయ్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,వైటిపి ఎస్ ఎస్ ఈ సమ్మయ్య, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, బీహెచ్ఈఎల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రుల బృందం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని హెలిప్యాడ్ చేరుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,జిల్లా ఎస్పీ చందన దీప్తి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు , అధికారులు మంత్రుల బృందానికి ఘనంగా స్వాగతం పలికారు.

# సెపక్ తక్రా అంతర్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం

## వరల్డ్ హిందూ లైన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు




**నల్లగొండ,ఫిబ్రవరి 24,మన సాక్షి:**

నల్లగొండ ఎన్.జి స్టేడియంలో కేలో తెలంగాణ వరల్డ్ హిందూ లైన్స్ ఆధ్వర్యంలో అంతర్ జిల్లా జూనియర్ సబ్ జూనియర్ సపక్ తక్రా క్రీడలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడోత్సవాలను వరల్డ్ హిందూ లైన్స్ వ్యవస్థాపకులు, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా నెంబర్ పెరిక సురేష్ ప్రారంభించారు.. ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా పది జిల్లాల నుంచి క్రీడాకారులు వచ్చారు. 250 కి పైగా సెపక్ తక్రా క్రీడాకారులు వచ్చారు. జూనియర్ సబ్ జూనియర్ సెపక్ తక్రా క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెరిక సురేష్ మీడియాతో మాట్లాడుతూ కెలో ఇండియా, కెల్లో తెలంగాణ జితో నల్గొండ నల్గొండ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం యువతకి చదువుతోపాటు క్రీడల్లో కూడా పోటీ తత్వం పెంచాలని లక్ష్యంతోని మా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు, వారి సూచనలపై ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. క్రికెట్ తో పాటు ఇతర ఆటలు ప్రోత్సాహానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఓబీసీ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్ ఎంపీ రాజ్యసభ మెంబర్ పార్లమెంటరీ బోర్డు మెంబర్ డాక్టర్ కె లక్ష్మణ్ గారు కూడా ప్రోత్సహికరం ఇచ్చారని అన్నారు. ఇన్ని టీములు పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది అని, క్రీడలతో పాటు మేము హెల్త్ క్యాంపులు మరియు అన్నదాన కార్యక్రమాలు ఇంకా సేవా కార్యక్రమాలు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా కరుణాకర్ రెడ్డి, ఎస్ అర్ ప్రేమ్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రెడ్డీ వైఫ్ ప్రెసిడెంట్, జితేందర్ నాథ్, ఉపేంద్ర, మల్లేష్, జగన్నాతా స్వామి పాల్గొన్నారు.

# రంజాన్ మాసానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలి: మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ,ఫిబ్రవరి 24,మన సాక్షి:**




వచ్చే నెలలో రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శనివారం నల్లగొండ పట్టణంలోని 12వ వార్డులో ఉన్న ఈద్గాను స్థానిక కౌన్సిలర్ మరియు మైనార్టీ కౌన్సిలర్లు, ఈద్గా కమిటీ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అదేవిధంగా ఈనెల 26వ తేదీన ఉన్న షబేభారత్ జాగారం రోజున ముస్లిం గ్రేవ్ యార్డ్ అన్నిటిని క్లీనింగ్ చేసి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈద్గాలో ఉన్న పెండింగ్ రోడ్డు పనులను రంజాన్ నెల ప్రారంభం కంటే ముందే పూర్తిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని, కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ను ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బోని రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ఈద్గా కమిటీ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# నియోజకవర్గ ఇంచార్జి నిసార్ అహ్మద్ కు ఘన స్వాగతం



**రామసముద్రం,పిబ్రవరి 24,మన సాక్షి:**

మండల కేంద్రంలో పర్యటన విచ్చేసిన నియోజకవర్గ ఇంచార్జి నిసార్ అహ్మద్ ను స్వాగతం పలికి పూల వేసి శాలువ కప్పి స్వాగతం పలికిన ఎంపిటీసీ మస్తాన్ ,నిసార్ అహ్మద్ ని ఇంటికి ఆహ్వానం పలికారు విందు లో పాల్గొన్నారు, మీ ఎంపిటీసీ పరిధిలోని నాయకులు కార్యకర్తలు గురించి చర్చించు కొన్నారు. ఆయన మాట్లాడుతూ మీకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు,ఎమ్మెల్యేగా నన్ను ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిని గెలిపించండి అని అన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సులు



**దేవరకొండ,ఫిబ్రవరి 24,మనసాక్షి:**

నల్లగొండ జిల్లా లోని వివిధ మండలాలలో నకిరేకల్, కేతేపల్లి, నార్కట్పల్లి, శాలిగౌరారం, మునుగోడు,నల్లగొండ, కొండమల్లేపల్లి,డిండి,దేవరకొండ, చింతపల్లి, పెద్దవూర, గుర్రంపోడు, నాంపల్లి, చండూరు, మర్రిగుడెం,నారాయణపురం కనగల్, పెద్దఅడిషర్ల పల్లీ, మండలాల్లో క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ ప్రశాంత్ రీజనల్ బిజినెస్ హెడ్ అరుణ్ కుమార్ రీజనల్ మార్కెటింగ్ మేనేజర్ అన్వేష్ రెడ్డి , నల్లగొండ జిల్లా టెరిటరీ మేనేజర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రస్తుత యాసంగి వరి పంటలలో వస్తున్నా అగ్గి తెగులు, పాము పొడ,నల్లి, మెడ విరుపు,కుళ్ళుడు నివారణకు అజొట్రిక్స్, మెంటార్ మరియు సూక్ష్మ పోషకాల నివారణకు తల్వార్ జింక్ సూపర్,బయోబ్లడ్, మరియు న్యూట్రోజన్ ప్యాడి నాణ్యతలో రారాజు అయినా అజొట్రిక్స్ మరియు మెంటర్ మందును వాడి అధిక దిగుబడులు పెంచుకోవాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు ప్రతి ఒక్క రైతు నాన్యమైన మందులు వాడి అధిక దిగుబడులను పొందాలని ఈ సందర్భంగా సూచించారు ఈ తెగులు మందుల వల్ల పర్యావరణానికి ఎలాంటి నష్టం ఉండదని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు మరియు క్రిస్టల్ డాక్టర్లు చల్లమల్ల విజయ్, దుబ్బ ప్రమోద్ నాగిళ్ల మనోజ్ కుమార్ రైతు సమన్వయ సమితి సభ్యులు ఆదర్శ రైతులు సన్న కారు, చిన్న కారు రైతులు అధిక సంఖ్యలలో రైతులు పాల్గొని విజయవంతం చేస్తున్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**అనంతగిరి ఫిబ్రవరి 25,మన సాక్షి :**



మండలంలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఎస్కే సమీరా, ఎం ఈ ఓ గా ఏ చందు, డీఈవోగా ఎం శ్రీజ కలెక్టర్ గా అలేఖ్య విద్యాశాఖ మంత్రిగా పి భవానీలు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నిర్వహణ సామర్థ్యం పెంపొందించుటకు తోడ్పడటమే కాక భవిష్యత్తులో ఆయా విద్యార్థులకు మధుర స్మృతులుగా ఉంటాయని అన్నారు. అనంతరం సాయంత్రం జరిగిన సమీక్షి కార్యక్రమాలలో విద్యార్థులందరూ తమ అనుభవాలను పంచుకున్నారు సోపరిపాలన దినోత్సవంలు ప్రతి చూపిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వనం సత్యనారాయణ కుమారి జయ ఎం మంగమ్మ శ్రీధర్ స్టాలిన్, కార్యక్రమం నిర్వాహకులు బాలేమియా విజయలక్ష్మి శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు పిఈటి నరేష్ రమేష్ శ్రీనివాస్ రవి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఉపయోగ నైపుణ్యాలు అవసరం



**మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 24, మన సాక్షి:-**

విద్యార్థులు జీవితంలో ఉపయోగపడే నైపుణ్యాలపై దృష్టి సారించింది వాటిని ఉపయోగించుకోవాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు తూడి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో ప్రేరణ, జీవితంలో ఉపయోగపడే నైపుణ్యాలపై పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటర్ లో జాయిన్ అయ్యేటపుడు జీవితంలో ఉపయోగపడే,ఉపాధి కల్పించే కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నందిపాటి గోపీ, సైదయ్య, అంజమ్మ, సైదులు, మక్లనాయక్, శ్రీదేవి,దుర్గా మల్లేశ్వరి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**నల్గొండ,ఫిబ్రవరి24,మనసాక్షి:**



నల్లగొండ పట్టణం పాత బస్తి హనుమాన్ నగర్ లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈరోజు మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలలో పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటేశ్వర శర్మ, కార్యక్రమం, నిర్వాహకులు తోగోటి రమేష్ చారి, మరియు దేవాలయం అధ్యక్షులు బైరగోని రాజయ్య మరియు దేవాలయ కమిటీ సభ్యులు ఊట్కూరి శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి సంప్రదాయ ప్రీతిగా సమ్మక్క సారలమ్మ జాతర

**పెన్ పహాడ్,ఫిబ్రవరి 24,మన సాక్షి:**



మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులో కొండల మధ్య కొలువుదీరిన కొంగు బంగారం, గిరిజనుల ఆరాధ్య వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఆలయ ప్రాంగణం భక్తులతో పోటెత్తింది. మొక్కులలో భాగంగా మాజీ ఉపసర్పంచ్ మండాది పాపయ్య కుమారుడు సందీప్ కు నిలువెత్తు బంగారమును సమర్పించారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాల ప్రీతిగా మహిళా కోలాటాలు ప్రజలను అబ్బురపరిచాయి. రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ బేబీ డాన్స్ ,మహిళా కోలాటాల పోటీలు భక్తులను ఆకట్టుకున్నాయి .దేవి రెడ్డి బ్రదర్స్ మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నాతాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రెడ్డి, సైదిరెడ్డి, రామ్ రెడ్డి ,సైదమ్మ పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీలను రెగ్యులర్ చేయాలి: డిప్యూటీ సీఎంకు వినతి

**నల్లగొండ, ఫిబ్రవరి 24, మన సాక్షి:**

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ఉన్న ఎలక్ట్రిసిటీ స్టోర్ లలో పనిచేస్తున్న హమాలీలను రెగ్యులర్ చేస్తూ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. శనివారం సిపిఎం శాసనసభ పక్ష మాజీ నాయకుడు జూలకంటి రంగారెడ్డి, ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కత్తుల యాదయ్యలతో కలిసి రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను ప్రజా భవన్ లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 220 మంది ఎలక్ట్రిసిటీ స్టోర్ కార్మికులుగా విద్యుత్ పరికరాలు ఎగుమతి దిగుమతులు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు వ్యవసాయం పారిశ్రామిక అభివృద్ధిలో విద్యుత్తు పరికరాలను లోడింగ్ అన్లోడింగ్ నిర్వహిస్తూ ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత ప్రమాదకరమైన బరువైన సామాగ్రిని ప్రమాదాలకు గురవుతూ అభద్రత భావంతో జీవనం కొనసాగిస్తున్నారు. విద్యుత్ శాఖలో గత 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న మమ్ములను గత ప్రభుత్వానికి అనేకమార్లు విజ్ఞప్తి చేశాము. ఇదే సంస్థలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించినది అదేవిధంగా ఎలక్ట్రిసిటీ స్టోర్లలో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న కార్మికులను ఆర్టిజన్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పిస్తూ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ వినతిపత్రం కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలి వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ,నాయకులు శ్రీనివాస్, శంకర్, యాదగిరిరెడ్డి తదితరులు ఉన్నారు.



# న్యాయవ్యవస్థ బలోపేతానికి బార్ అసోసియేషన్ కృషి అభినందనీయం

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే

**కోదాడ టౌన్ ఫిబ్రవరి24, మనసాక్షి :**



కేసులు పెండింగ్లో ఉంచకుండా సామాన్య మానవునికి సత్వరం న్యాయం జరిగే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే అన్నారు. శనివారం కోదాడ కోర్టులో సబ్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ల కోర్టుల ప్రారంభోత్సవంతోపాటు కోదాడ కోర్టు భవనానికి శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. వివాహ సంబంధాల వివాదాలతో న్యాయం కోసం కోర్టు కోస్తున్న మహిళలను పదేపదే కోర్టులకు తిప్పకుండా సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకే అదనపు కోర్టులను మంజూరు చేస్తున్నామని చెప్పారు. న్యాయవాదులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని న్యాయవ్యవస్థకు వన్నె తేవాలన్నారు .కోదాడ బార్ అసోసియేషన్ న్యాయవ్యవస్థ ప్రతిష్టతకు చేస్తున్న కృషిని అభినందించారు. హైకోర్టు జడ్జిలు వినోద్ కుమార్, లక్ష్మణ్ ,విజయ సేనా రెడ్డి, పుల్లా కార్తీక్ లు మాట్లాడుతూ, సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులకు వృత్తి నైపుణ్య విలువలను అందించాలని సూచించారు .భవిష్యత్ తరాలు న్యాయవాద వృత్తిని స్వీకరించే విధంగా ఆదర్శంగా నిలవాలన్నారు. అదనపు కోర్టులు కేసుల సత్వర పరిష్కారానికి దోహదపడతాయన్నారు.నూతన భవన నిర్మాణాన్ని కోదాడ బార్ అసోసియేషన్ కాలయాపన చేయకుండా త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. కోదాడలో కోర్టుల భవన నిర్మాణాలు చారిత్రాత్మకంగా నిలవాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబతిని నాగార్జున మాట్లాడుతూ ,కోదాడ కోర్టు నిర్భవన నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు మంజూరు చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కోదాడ బార్ అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కోదాడకు అదనపు కోర్టులు మంజూరు చేయడం తో కక్షిదారులు దూరప్రాంతాలకు వెళ్లకుండా కోదాడలోనే న్యాయం పొందే అవకాశం కలిగిందన్నారు. కోదాడకు అడిషనల్ జిల్లా కోర్టును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో రాణిస్తున్న సుధాకర్ రెడ్డి, రాధాకృష్ణమూర్తిలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.జిల్లా జడ్జి రాంగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే, హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లా నాగేశ్వరరావు ,కొల్లి సత్యనారాయణ, కోదాడ జూనియర్ సివిల్ జడ్జి భవ్య బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్ బాబు ,జాయింట్ సెక్రటరీ సీతారామరాజు, కోశాధికారి పాష,కార్యదర్శి రాజు, సూర్యాపేట డిఎస్పి రవి ,కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మునిసిపల్ కమిషనర్ రమాదేవి, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఊరేగింపు

**పెన్ పహాడ్,ఫిబ్రవరి 24,మన సాక్షి:**



మండల%శీ%లోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర సందర్భంగా శనివారం నుండి ఈ నెల 29 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. జాతర కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున సుందరంగా అలంకరించిన ఉత్సవ విగ్రహాలను, ఉత్సవ విగ్రహమూర్తులను, తంగళ్ళపల్లి పాండయ్య ఇంటిలో దేవత మూర్తుల అలంకరణ అనంతరం గ్రామ పురవీధులలో భాజా భజంత్రీలతో కోలాటాలతో చప్పట్లతో భారీ ఊరేగింపు నిర్వహించినారు. కార్యక్రమంలో 25న గ్రామంలో కోలాటం ప్రబండ్ల ప్రదర్శన ,తంగేళ్లగూడెంలో అమ్మవారి ఊరేగింపు, 26న ఊరేగింపుతో గ్రామపురవీధులలో భాజ భజంత్రీలతో , కోలాటాలతో , చప్పట్లతో భారీ ఊరేగింపు నిర్వహించనున్నారు. 26న తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీ లు, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, ముకుందాపురంలో దేవతల ఊరేగింపు, చీదేళ్లలో ఆలయం వద్ద నలబోలు కుటుంబం సభ్యుల సహకారంతో అన్నదానం,28న మెడిసిన మెట్ల శివ ఆధ్వర్యంలో అన్నదానం, రామన్నగూడెంలో ఊరేగింపు, 29న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ ప రెడ్డి సీతారాం రెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతా రెడ్డి, దేవాలయ అర్చకులు బాదరబోయిన గోపయ్య, బిజీగా గోపి, దేశ గాని రాజీవ్ గాంధీ, దేవాలయ కమిటీ మెంబర్స్, స్టీరింగ్ కమిటీ నెంబర్స్, మాజీ వార్డు నెంబర్స్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు దేవాలయ పునర్నిర్మాణ దాతలు పాల్గొన్నారు.

# చిలకలగండి ముత్యాలమ్మ జాతరకు వేలం




**దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 24 మన సాక్షి :**

అశ్వారావుపేట మండలం వినాయకపురం లోని శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 29న టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహిస్తారని దేవస్థానం ఈఓ సూర్యప్రకాశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రియల్ 5 నుంచి ఏప్రియల్ 11 వరకు కొబ్బరికాయలు, పూజ సామాగ్రి విక్రయం, కొబ్బరిచిప్పలు సేకరణ, ఐస్ క్రింలు, లడ్డు, పులిహోర ప్రసాదాలు, విక్రయించేందుకు వేలంపాట నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు

# నీటి ఎద్దడి-అక్కరకు రానీ మిషన్ భగీరథ



**నేరేడుచర్ల, ఫిబ్రవరి 24, మన సాక్షి:**

నేరేడుచర్ల మండలం పరిధిలోని సోమారం గ్రామంలో ప్రజలు నీటి సమస్యతో చాలా రోజుల నుండి ఇబ్బంది పడుతున్నారు.గ్రామంలో మిషన్ భగీరథ మంచినీళ్లు పైపు లైన్ ట్యాంక్ ఉన్నపటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండాపోయింది. అని,గ్రామం మొత్తంగా వాటర్ సప్లై సరిగ్గా లేక నీళ్లు సరిపోవడంలేదని, మిషన్ భగీరథ నీటిని నోచుకోని పరిస్థితి అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అజయ్ కీ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పదిహేను,ఇరవై రోజులకు ఒకసారి నీరు వస్తే గగనం అని ఇప్పుడే ఈలాంటి పరిస్థితి ఉంటే వేసవి కాలంలో ఎలాంటి నీటి సమస్య ఉండకూడదు అని గ్రామస్తులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి మెండుగా ఉటుంది అని మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపంగా అజయ్ ప్రజల సమస్యను గ్రామ కార్యదర్శి ఇంచార్జ్ అరుణ కీ తెలియజేషి వారి సహకారతో గ్రామంలో ఉన్నా బోర్ల ను రిపేర్ చేపించి కొత్త పైపులైన్ల అమర్చి వాటి ధ్వారా నీటి సరఫరా జరిగిగే విధంగా దెగ్గర ఉండి ప్రత్యేకంగా గ్రామ సిబ్బందికీ సహకరించి గ్రామ ప్రజల నీటి సమస్యను తీర్చివేశారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవలాల్ ఆశయాలే గిరిజనులకు స్ఫూర్తి



**మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 24, మన సాక్షి:-**

సంత్ సేవలాల్ ఆశయాలే గిరిజనులకు యువతకు స్ఫూర్తి అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ లు అన్నారు. సంత్ సేవలాల్ 285వ జయంతి వేడుకలను శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సేవలాల్ మార్గం అందరికీ అచరణియమని చెప్పారు.అహింస మార్గాన్ని సూచించిన శాంతి పరస్పర సహకారం కోసం కృషీ చేశారని అన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనీ అనాడే చెప్పిన గొప్ప మనిషి అని పేర్కొన్నారు.ప్రతి తండాలు ,మారుమూల గూడెంలలో వారీ ఆశయాలను తీసుకపోవాలని చెప్పారు.ప్రభుత్వం గిరిజనులకు ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే సంత్ సేవలాల్ జయంతి వేడుకలకు అదనంగా మరో రూ.కోటి మంజూరు చేసిందని గుర్తు చేశారు.ప్రభుత్వ విప్ పదవి గిరిజనులకు ఇచ్చి ప్రాధాన్యత కల్పించారని తెలిపారు.మొదట ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి క్యాంప్ లోని బంజారా భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.బంజారా మహిళల వేషధారణ,కోలాటం, డప్పు వాయిద్యాలు పలువురిని ఆకట్టుకున్నారు.అనంతరం రమేష్ మాహా రాజ్ మహాబోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దీరవత్ స్కైలాబ్ నాయక్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,రతన్ సింగ్ నాయక్, ఎంపీపీ నందిని రవితేజ,త్రిపురరాం జెడ్పీటిసి భారతి భాస్కర్ నాయక్,శ్రీనివాస్, కృష్ణయ్య, నాగు నాయక్, సిద్దు నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్, నాగరాజు నాయక్, మాన్య నాయక్,రవి నాయక్, మాంగ్య నాయక్,చక్రి నాయక్,అశోక్ నాయక్, సీతారాం నాయక్, నెహ్రూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరి పాలన దినోత్సవం



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ఫిబ్రవరి 24 మనసాక్షి:**

ఆమనగల్లు పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పాఠశాలలో శనివారము స్వయం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కింది స్థాయి విద్యార్థులకు చక్కగా విద్యార్థులకు పాటలను బోదించారు.విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు.కొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవ హరించారు.సంస్కృత కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం,విద్యార్థిని విద్యార్థులు,పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్రయ్య నియామకం

**నేరేడుచర్ల, ఫిబ్రవరి 24, మన సాక్షి :**



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నే గ్రామానికి చెందిన యం.ఆర్.పి.యస్ మరియు యం.యస్.పి సీనియర్ నాయకులు యడవల్లి చంద్రయ్యను స్యూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించి నియామక పత్రాన్ని యంఆర్పి.యస్ మరియు యం.యస్.పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంతో స్యూర్యాపేట జిల్లా ఇంచార్జి త్సురికంటి అంజయ్య మాదిగ,హుజుర్ నగర్ నియ్మెజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు మాదిగ అందజేశారు.చంద్రయ్య గత 20 సంవత్సరాలుగా యం.ఆర్.పి.యస్ కు ఉద్యమ స్ఫుర్తితో అలుపెరుగని ఉద్యమ నాయకునిగా మండల, జిల్లా పదవులు గుర్తించి సేవలందిచిన చంద్రయ్యను యం.ఆర్.పి.యస్ మరియు యం.యస్.పి జిల్లా నాయకత్వం ఆయనను స్యూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుత్ను నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన జిల్లా నాయకత్వంకు ఉద్యమ కృతజ్ఞతలు తెలియజేస్ను నాకు ఇచ్చిన ఈ పదవికి ఫ్పుర్తి న్యాయం చేస్తానని ఆయన అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలచంద్రు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి: ఎమ్మెల్యే బాలు నాయక్




**చింతపల్లి,ఫిబ్రవరి 24,మనసాక్షి:**

ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మండలంలోని ఇటీవల సాంక్షన్ అయిన 50 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను వారు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన లబ్ధిదారులు ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా నెరవేరుస్తుందని అందుకు కళ్యాణం చేసే ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి లక్ష 16 వేల రూపాయలతో పాటు ఒక తులం బంగారాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు పరిచేందుకు ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలను విడతల వారిగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 500 రూపాయలకే ఉచిత గ్యాస్ పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం, గృహలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ స్థానిక ఎంపీడీవో సుజాత, డిప్యూటీ తాసిల్దార్ హర్షద్, ఆర్ ఐ యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం డిసిసి ఉపాధ్యక్షులు డి.సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రత్యేక పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**మెలియాపుట్టి,ఫిబ్రవరి 24,మన సాక్షి:**

ఓటు హక్కును ప్రతిఒక్కరూ కలిగుండాలని తహశీల్దారు కే. జానకమ్మ తెలిపారు.స్వీప్ ఎక్టీవీటీ లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని తహశీల్దారు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది తహశీల్దారు కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి పలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. “ఓటే మన ఆయుధం-ఓటుహక్కును వినియోగిద్దాం” అని నినాదాలు చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పద్దెనిమిది ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని,అలాగే ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఒక ఆయుధమని దానిని సద్వినియోగం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమెతో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వైకుంతరావు,రెవెన్యూ సిబ్బంది, స్థానిక జూనియర్ కళాశాల సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర వ్యవసాయంలో పినాకిల్ విద్యార్థులు

**నేరేడుచర్ల, ఫిబ్రవరి 24, మన సాక్షి:**



నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా శనివారం పిల్లలు ఒకరోజు ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు.అక్షరాలు నేర్పడం అంటే పలకబలపమే కాదు బొమ్మలు,నాట్యం ద్వారా బోధన చేశారు.మన పిల్లల పట్ల మన గొప్ప కర్తవ్యం మొదట వారిని ప్రేమించడం,రెండవది వారికి నేర్పించడం.మన పిల్లలకు తమను తాము పరిపాలించుకునే జ్ఞానం మరియు సాధనాలను కలిగి ఉండేలా వారికి సమర్థవంతంగా నేర్పించడం అని విజ్ఞాస కలిగించారు.అలాగే కొందరు విద్యార్థులు రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు,అధికారులుగా పాత్ర పోషించారు.ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ చైర్మన్ మదార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం అవుతుందని,సమాజ హితానికి పనికి వచ్చే విద్యార్థులను తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే అని,అక్షరాల వ్యవసాయంలో ఒక్క రోజు ఉపాధ్యాయులు పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు,పుర ప్రముఖులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సినోప్సిస్ సాఫ్ట్ వేర్ సంస్థ సామజిక సేవ అభినందనీయం: ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి (ఫిబ్రవరి 24)మన సాక్షి**



మియాపూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రైమరీ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు సినోప్సిస్ సాఫ్ట్ వేర్ సంస్థ వారి సౌజన్యంతో నిర్మాణ్ .ఆర్గ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థ, 3 అదనపు తరగతుల గదులు, సైన్స్ లాబ్ పరికరాలు, గ్రీన్ బోర్డులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సినోప్సిస్ సంస్థ వారు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు సామజిక సేవ కార్యక్రమాలు చేయడం చాల అభినందనీయమని సమాజము కోసం ఎదో చేయాలనే తపన వలన సమాజ హితం సమాజ సేవలు చేయడం చాల గొప్ప విషయం అని, సినాప్సిస్ ఓదార్యం చాలా గొప్పది అని , హాఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థుల చదువుకు ఎటువంటి హాఆటంకం కలగకుడదనే ఉద్దేశ్యంతో సినాప్సిస్ సంస్థ వారు ఎంతో ఔదర్యంతో హాపేద విద్యార్థులకు మేలు కలిగే విధంగా హానేడు హాపాఠశాల ప్రాంగణంలో సోలార్ వ్యవస్థ ను 3 అదనపు తరగతుల గదుల నిర్మాణం చేపట్టడం జరిగినది అని, సైన్స్ ల్యాబ్ పరికరాలు,అన్ని తరగతి గదులలో కొత్త గ్రీన్ బోర్డు లు ఏర్పాటు చేయడం, హావితరణ గా ఇవ్వడం చాలా గొప్ప విషయం అని హాఎమ్మెల్యే గాంధీ హాఅన్నారు. సమాజం పట్ల సేవ చేయాలనే తపన హాసేవ చేయడానికి హాసినాప్సిస్ సంస్థ వారిని హాఎల్లవేళలా ముందు ఉంటారని హాఎమ్మెల్యే గాంధీహాకొనియాడారు. నాయకులు కూడా తమ ప్రాంత పరిధిలోని ప్రభుత్వ పాఠశాల లకు ఎదో ఒక రూపంలో సహాయం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. హాతో వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని ఎమ్మెల్యే గాంధీ హాపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినోప్సిస్ హాసంస్థ డైరెక్టర్ నరేంద్ర,సీనియర్ మేనేజర్ హాసింహ , నిర్మాణ్ సంస్థ కో ఆర్డినేటర్హాఅనురాధ, భార్గవ రామ్, భగవాన్ , ప్రధానోపాధ్యాయురాలు వసుంధర దేవి , ఉపాధ్యాయులు హాబాల్ రెడ్డి ,మదన్ మోహన్ సత్యనారాయణరావు,వీణ ,గౌసియా,హా మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, చంద్రిక ప్రసాద్,మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఖాజా ,స్వరూప, ముజీబ్, రోషన్, తిమ్మరాజు, శ్రీ శైలం, రామకృష్ణ,గోల్కొండ రాజు,సాయి, శివ ముదిరాజ్, నరేష్ , చిరు, బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లు రవి కి ఎంపీ టికెట్ కేటాయించాలి



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ఫిబ్రవరి 24 మనసాక్షి:**

టిపిసిసి ఉపాధ్యక్షుడు ఎంపీ ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి కి నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీ టికెట్ ను కేటాయించా లని కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్పుల జంగయ్య పార్టీ అధిష్టానాన్ని కోరారు. శనివారము కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు,ఆమనగల్లు మున్సిపల్ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములుతో కలిసి విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి గతంలో రెండుసార్లు ఎంపీగా పోటీ చేసిన మల్లు రవికి 2024లో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నుంచి టికెట్ కేటాయించి బరిలో నిలపాలని ఆయన కోరారు. ఈ ప్రాంతంలో గత 25 సంవత్సరాలుగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ పార్టీ ప్రభావం లేకున్నా సమయంలో నిలిచిన వ్యక్తి ఏకష్టం వచ్చినా పిలిస్తే పలికే మల్లు రవికే తమ మద్దతు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గమైన ఈ ప్రాంతం నుంచి ఆయనకు సుపరిచితుడు నమ్మిన బంటుగా ఉన్న మల్లు రవికే టికెట్ కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ప్రసాద్ , రాఘవేందర్,పాల్గొన్నారు.

# అమ్మానాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ



**సూర్యాపేట,ఫిబ్రవరి 24,మనసాక్షి:**

యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్లు అన్నారు. అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పాత ఎస్పీ కార్యాలయ అవరణలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ వారు ప్రారంభి మాట్లాడారు. అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెరుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, షూస్ పంపిణీ చేయడంతో పాటు గురుకులాల్లో పలు సౌకర్యాల కల్పనకు కృషి చేసినట్లు వివరించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక సేవలో తమ ఫౌండేషన్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతలపాటి భారత్ మహాజన్, బోల్లేద్దు దశరథ, పెరుమాళ్ళ మౌనిష్, గుండగానీ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# ఓబిసి రాష్ట్ర కమిటీలో రాజుకు చోటు

**నాచారం,ఫిబ్రవరి24,మన సాక్షి**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబిసి విభాగం నూతనంగా ప్రకటించిన రాష్ట్ర కమిటీ లో ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఎనుగంటి రాజు నేత కి చోటు దక్కింది. ఓ బి సి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాజు నేతను నియమించినందుకు పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు నేత మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో మరియు భారతీయ జనతా పార్టీ యూత్ వింగ్ విభాగంలో ఏ బాధ్యత అప్పజెప్పిన పూర్తిస్థాయిలో నిర్వహించిన సందర్భంగా పార్టీ మళ్లీ నామీద నమ్మకంతో రాష్ట్ర స్థాయిలో పదవి ఇచ్చినందుకు ఆనందంగా ఉంది అని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడిగా రాబోయే రోజుల్లో తప్పకుండా భారతీయ జనతా పార్టీ తరపున తెలంగాణ రాష్ట్రంలోని 56 శాతానికి పైగా ఉన్న బీసీల సమస్యల మీద గొంతెత్తుతానని తెలిపారు. దేశ ప్రధానిగా ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి మళ్లీ ప్రధానిగా రావడం కోసం తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావటమే లక్ష్యంగా నిరంతరం కష్టపడుతామని, దేశంలో గత 75 సంవత్సరాల కాలంలో బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. వెనుకబడిన తరగతుల సామాజిక వర్గాలకు సరైన విద్య, వైద్యం, ఉపాధి కల్పన కోసం పోరాటం చేస్తామని, బీసీలకు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా అవకాశాలు వచ్చినప్పుడే ఆ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో పదవి బాధ్యతలు అప్పగించినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖకు మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు.

# బాలలు హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**మర్రిగూడ,ఫిబ్రవరి 24,మన సాక్షి:**



బాలల హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు పొనుగుటి అంజన్ రావు తెలిపారు. శనివారం మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ఎర్రగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులు ఏ విధంగా విద్యను కొనసాగిస్తున్నారు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమాజానికి ఆదర్శంగా ఉండాలని ప్రతి విషయంలో బాధ్యతతో కూడిన హక్కులను కలిగి ఉండాలని, స్వేచ్ఛతో కూడిన చదువును కొనసాగించాలని, ఎవరైనా బాలల హక్కులను కాలరాయాలను చూస్తే అట్టి వారిపై కఠినంగా చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు, బాలలు తమకు ఉన్న హక్కులను తెలుసుకోవాలని బాలల హక్కులకు భంగం చేసే అన్ని ఫిర్యాదులను విచారణ జరపడం. బాలల హక్కులకు ఆటంకం కల్గించే వాటిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నేషనల్ అడ్వసరి కమిటీ మెంబర్ డాక్టర్ సయ్యద్ మతిన్ హైమద్, బాలల సంక్షేమ సమితి చైర్మన్ చింత కృష్ణ , మెంబర్ ఈదా భాస్కర్ విడబోయిన కిరణ్, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గణేష్ , జిల్లా సెక్టరియల్ ఆఫీసర్ ఆర్ వీరేందర్ కుమార్, సిడిపిఓ. లావణ్య కుమారి , సూపర్వైజర్ యశోద పాల్గొన్నారు

# ఆటోను ఢీకొన్న కారు ఒకరు మృతి నలుగురికి తీవ్ర గాయాలు

**అర్వపల్లి,ఫిబ్రవరి 24,మన సాక్షి:**



శుభకార్యానికి కుటుంబంతో సహా వెళ్తున్న ఆటోను మితిమీరిన వేగంతో వస్తున్న కారు ఢీకొట్టడంతో ఒక మహిళ మృతి చెంది, నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని తిమ్మాపురం ఆవాస్ గ్రామం గోపాల్ రెడ్డి నగర్ లో శనివారం సాయంత్రం జరిగింది. అర్వపల్లి ఎస్సై ఐ మహేంద్ర నాథ్ తెలిపిన వివరాల ప్రకార%శీ% కోడూరు గ్రామానికి చెందిన గంట ఎల్లమ్మ 42 తన తల్లి గారి గ్రామమైన తిమ్మాపురం చెందిన బొడ్డు లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో కలిసి తిమ్మాపురం నుండి అర్వపల్లి వైపు వస్తుండగా జనగామ నుండి సూర్యాపేట వైపు వెళుతున్న కారు అతివేగంగా వచ్చి గోపాల్ రెడ్డి నగర్ సమీపాన ఎదురుగాడీ కొట్టడంతో ఆటోలో ముందరలో కూర్చున్న గంట ఎల్లమ్మ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. డ్రైవర్ లక్ష్మణ్ కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడడంతో వారిని సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తల్లి గారి బంధువులతో కలిసి శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి శుభకార్యం నిమిత్తం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు మృతురాలి బంధువులు తెలిపారు. కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వైభవంగా లక్ష్మిజనార్దన స్వామి రథోత్సవం

**రామసముద్రం,పిబ్రవరి24,మన సాక్షి:**



మండల కేంద్రంలో వెలసిన లక్ష్మిజనార్ధన స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారిరాథోత్సవాన్ని వైభవం గా నిర్వహించారు. ఉదయం స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేసి అర్చకులచే వేద మంత్రోచ్చారనలతో హెూమాలు శాంతిపూజలు నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం శ్రీదేవి, భూ దేవి సమేత శ్రీలక్ష్మి జనార్ధన స్వామిని రథం పై పురవీధుల్లో ఊరేగింపుజేశారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామి వారి రాథోత్సవం లో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా అభ్యుదయ ఫౌండేషన్



**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, ఫిబ్రవరి 24: మన సాక్షి :**

మాడ్గుల మండల కేంద్రానికి చెందిన అన్నెపాక రాములు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్, శ్రీ స్వయంభు శివ లింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ సూదిని పద్మా రెడ్డి శనివారం మాడ్గులలోని మృతుడు అన్నెపాక రాములు ఇంటిని సందర్శించి ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. మృతుడు రాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన పద్మా రెడ్డి తన వ్యక్తిగత సహాయం కింద మృతుడు కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అభ్యుదయ ఫౌండేషన్ తరపున కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు పద్మారెడ్డి భరోసా కల్పించారు. అదేవిధంగా పిసిసి కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండు గౌడ్, ఎంపీటీసీ సభ్యులు పులికంటి లక్ష్మి లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ అన్నె పాక జంగయ్య, ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, కాంగ్రెస్ నాయకులు ముక్తాల కృష్ణయ్య గౌడ్, రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు భాస్కర్, అన్నెపాక కిరణ్, ఆర్ఎంపీ డాక్టర్ విజయ్ కుమార్, అనేపాక భారీం, మాజీ వార్డ్ మెంబర్ పులికంటి సైదులు, తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

# యువత మెడికల్ కోడింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: మాజీ మంత్రి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట,ఫిబ్రవరి 24,మన సాక్షి:**



నిరుద్యోగ యువత మెడికల్ కోడింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కూడ రోడ్డులో మెడ్ సోల్ మెడికల్ కోడింగ్ సొల్యూషన్స్ శిక్షణ సంస్థను ఆయన ప్రారంభించి మాట్లాడారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాల కోసం వెతుకులాడటంతో పాటు ఇలాంటి శిక్షణ సంస్థలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. మెడిసోల్ మెడికల్ కోడింగ్ సంస్థ డైరెక్టర్ మాచర్ల కిరణ్ మాట్లాడుతూ మెడికల్ కోడి శిక్షణకు డిగ్రీ అపైన చదివిన విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులుగా పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు మెడికల్ కోడింగ్ లో శిక్షణ తీసుకుంటే హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రస్తుతం ఆన్లైన్లో కొనసాగుతున్న ఈ శిక్షణ మార్చి ఒకటి నుంచి ఆఫ్ లైన్ లో అందుబాటులో ఉండనుందన్నారు. ఈ శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు వేముల కొండ పద్మ,ఎలిమినేటి అభినయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పంతంగి దశరథ, చింతమళ్ళ రమేష్,కొండపల్లి దిలీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి ప్రజా పోరు యాత్ర



**రామసముద్రం,పిబ్రవరి 24,మన సాక్షి:**

భారతీయ జనతాపార్టీ కేంద్ర రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు రాష్ట్రంలోను,దేశం లోని కాంగ్రెస్ పార్టీ, వైసీపీ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా మండలం లోని పలు పంచాయతీలలో ప్రజా పోరు యాత్ర నిర్వహించారు ఈసందర్భంగా మండల బిజెపి మండల అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ 2019సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలైనా సంవత్సరానికి జాబ్ క్యాలెండర్ అన్నారు, జాబ్ క్యాలెండర్ లేదు, మధ్యపాననిషేధం అన్నారు, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి 14,15ఆర్థిక సంఘం నిధులు సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించు కొన్నారని, జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెపుతారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు బిజెపి కృష్ణమూర్తి, ఇంజం ఆనంద్ కుమార్,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మానిక్

**కంగ్టి , ఫిబ్రవరి 24 ,మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్- రాయిపల్లి ఆటో డ్రైవర్లు సిఐటియు అనుబంధంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా శనివారం నారాయణఖేడ్ పట్టణంలో రాయిపల్లి రూట్ ఆటోల అడ్డా వద్ద సిఐటియు యూనియన్ జెండాను సిఐటియు మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు.

డ్రైవర్లకు సామాజిక భద్రత పథకాలు లేవు, అనారోగ్యం పాలై ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆ సంక్షేమ బోర్డు ద్వారా ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, పిల్లల చదువులు, పెండ్లికి ఆర్థిక సహాయం అందించేలా ఈ సంక్షేమ బోర్డులో నిధులు మంజూరు చేయాలని అన్నారు, కేరళలో అమలు చేస్తున్న సంక్షేమ బోర్డు విధానాలను పరిశీలించి తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రమాదాలు తగ్గించేందుకు మోటర్ వాహన చట్టాన్ని సవరణలు చేస్తామని పేరుతో కేంద్ర ప్రభుత్వం యాక్ట్-2019 ని తీసుకువచ్చింది. చిన్న చిన్న పొరపాటులకు వేలాది రూపాయలు జరిమానులు వసూలు చేస్తూ, డ్రైవర్లకు జైలు శిక్షలు కూడా అమలు చేస్తూ డ్రైవర్లకు జీవించే పరిస్థితి లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు పర్మిట్ ఇవ్వడం, ఫైనాన్స్,15 సంవత్సరాలు దాటిన వాహనాల స్క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం పెంపుదల టోల్ చార్జీల పెంపు వంటివి చట్టం ద్వారా అమలు చేయడం విడ్డూరం అన్నారు,గత కొన్ని సంవత్సరాలుగా ఈచట్టంలో మార్పులు చేయాలని అనేక ఆందోళన పోరాటాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఒత్తిడి తీసుకురాలేదు. నూతనంగా



అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అయినా ఎం,వి యాక్ట్ 2019లో సవరణలు చేయాలి. భారతీయ న్యాయ సంహిత బిఎంఎస్,106(1)(2)ను రద్దు చేయాలి,ఈ బస్ స్కీం వలన నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

సిఐటియు జిల్లా నాయకులు బాబురావు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రానున్న రోజుల్లో ఆటో కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నారాయణఖేడ్ నాయకులు అరుణ్, సతీష్,మోషప్పా,శ్రీను, కాన్సిరాం, ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు మాణిక్యం, ఉపాధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి ఆకాష్, సహాయ కార్యదర్శి దేవదాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ విట్టల్ రావు, కోశాధికారి బలరాం, కమిటీ సభ్యులు బాబన్న,విట్టల్, సుభాష్, సంగప్ప,రామగౌడ్ దశరథ్, కరస్ గుత్తి రూట్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు రాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు సుశీల, రాజు, సుధాకర్, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో అదనపు సివిల్ జడ్జ్ కోర్టు, ఈ సేవా కేంద్రాలు ప్రారంభం



**సూర్యాపేట,ఫిబ్రవరి 24,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సేవ కేంద్రము, రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జ కోర్టుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే పోలీసుల గౌరవ వందనంను స్వీకరించారు. అనంతరం ఆయన వాటిని ప్రారంభించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ, రాజగోపాల్, సబ్ జడ్జి జి, శ్రీవాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే, సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జ జె, ప్రశాంతి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హైకోర్టు న్యాయమూర్తులు టి, వినోద్ కుమార్, కె, లక్ష్మణ్, బి, విజయసేన్ రెడ్డి, పుల్ల కార్తీక్, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోండ్రాల అశోక్, జనరల్ సెక్రెటరీ పోలెబోయిన నర్సయ్య యాదవ్, డిఎస్పీ జి, రవి, న్యాయవాదులు, కోర్టు పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

**కొడంగల్ ఫిబ్రవరి 24 మన సాక్షి.**



కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పరిధిలోగల నంద్యా నాయక్ తండా గ్రామపంచాయతీ లో వెలిసినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఘనంగా వేద మంత్రాలతో, భజన , బజెంత్రి లోతో అంగరంగ, వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పూజారి హేమా మహేశ్వరి మాట్లాడుతూ, ఎక్కడో మారుమూల ప్రాంతంలో తండలో 1995వ సంవత్సరంలో వెలసినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ఆరునెల సమయంలో తండావాసులు మందిరం నిర్మించడం జరిగింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం కల్యాణోత్సవం తో పాటు ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని అన్నారు గ్రామ పెద్దలు వివిధ పార్టీ రాజకీయ నాయకులు గుడి నిర్మాణం అభివృద్ధి, కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్,కిషన్ నాయక్, అంబ్రయ నాయక్, దేవిజా. నాయక్, రమేష్ నాయక్, గ్రామ పెద్దలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వపరిపాలన దినోత్సవం వేడుకలు



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ఫిబ్రవరి 24 మనసాక్షి:**

ఆమనగల్లు మున్సిపాలిటీ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులు చక్కగా విద్యార్థులకు పాటలను బోధించారు. డీఈవోగా రితిక విద్యాశాఖ మంత్రిగా వైష్ణవి కలెక్టర్గా బిందు శ్రీ పాఠశాల చైర్మన్ గా సుశాంత్ రెడ్డి ఎంఈవోగా కృతిక సభ అంజుమ్ డైరెక్టర్ గా శృతి కీర్తన పాఠశాల ప్రిన్సిపాల్ గా నందకిషోర్ వైస్ ప్రిన్సిపల్ గా సాయిరాం కొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ ఆనంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విటల్ బాబు,పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించండి

**మెలియాపుట్టి,ఫిబ్రవరి 24,మన సాక్షి:**



రానున్న సార్వత్రిక ఎన్నికలలో పాతపట్టణం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. శనివారం శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం కరజాడ గ్రామంలో ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఇంటింటికి వెళ్లి సీఎం జగనన్న చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి , చేసిన మంచి పనులు గురించి వివరించారు. ఒక్క రూపాయి లంచం లేకుండా అవినీతి లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులు ఇంటి వద్దకే సీఎం జగనన్న సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందించారని అన్నారు. పాత పట్టణ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేయాలని కోరారు. టిడిపి జనసేన పార్టీ తప్పుడు వాగ్దానాలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న జగనన్నను మళ్ళీ సీఎం చేయాలని కోరారు. అలాగే మళ్లీ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి గ్రామములో పూల వర్షం కురిపించి తామంతా రెడ్డి శాంతికి ఓట్లు వేసి గెలిపిస్తామని ముక్తకంఠంతో పలికి జై జగన్ ....జై రెడ్డి శాంతి అంటూ నినాదాలు చేసి ఎన్నికల ప్రచారంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ ఎన్నికల ప్రచారంలో రెడ్డి శ్రావణ్, రెడ్డి ఓం శ్రీ కృష్ణ, ఎంపీపీ ప్రతినిధి బై పోతు ఉదయ్ కుమార్ జడ్పీటీసీ ఎండయ్య, మండల కన్వీనర్ పల్లి యోగి, పిఏసిఎస్ అధ్యక్షులు బాలరాజు, గ్రామ సర్పంచ్ పల్లి జయసుధ, బమ్మిడి ఖగేశ్వరరావు, బమ్మిడి చక్రపాణి, బాలరాజు, జయముని రావు, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# 317 జీవోపై సబ్‌కమిటీ చైర్మన్‌గా దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అందోలు, ఫిబ్రవరి 24, మన సాక్షి:**



ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ట్రెజరీ నుంచి జీతం అందుకుంటున్న సిబ్బంది ఎదుర్కొంటున్న జీవో 317 సమస్యలపై స్టడీ చేసి పరిష్కార మార్గాలను సూచించేలా ప్రభుత్వం శనివారం మంత్రివర్గ ఉప సంఘంను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి శాంతాకుమారి జీవో (నెం. 292)ను జారీ చేసింది. కమిటీకి చైర్మన్‌గా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహను చైర్మన్‌గా ఈ కమిటీలో మరో ఇద్దరు మంత్రులు దుద్దిళ్ళ శ్రీధరాబాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా నియమించారు. జీవో 317తో తలెత్తిన సమస్యలు, ఉద్యోగులు%--% ఉపాధ్యాయుల అభిప్రాయాలు, గతంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనలు, ఇకపైన సమస్యలను అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలు.. ఇలాంటి అనేక అంశాలను స్టడీ చేసి తగిన సిఫారసులతో పాటు నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీకి సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి కన్వీనర్ గా వ్యవహరించనున్నారు. ఈ కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చే నివేదికకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

# చందంపల్లి కాంగ్రెస్ అధ్యక్షునిగా సైదులు ఎన్నిక



**నకిరేకల్,ఫిబ్రవరి 24,మనసాక్షి:**

మండలంలోని చందంపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా గ్రామానికి చెందిన మేడ బోయిన సైదులు ను ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశం మేరకు నియమించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే వీరేశం ను నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ కలిశారు. ఉపాధ్యక్షుడిగా యార వెంకన్న ప్రధాన కార్యదర్శిగా మాచర్ల యాదగిరి కోశాధికారిగా దోమలపల్లి ఉమేందర్ సహాయ కార్యదర్శిగా కలి మె ర మహేష్ గౌరవ సలహాదారులుగా మందడి శిశుపాల్ రెడ్డి వంగూరి నరసింహ మాధగోని సతీష్ గౌడ్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు అందరి సహాయ సహకారాలతో పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు తనను నియమించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**దంతాలపల్లి ,ఫిబ్రవరి 24, మన సాక్షి.**



మండలంలోని రామానుజపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధర్మారపు ఉప్పలయ్య (58), అక్కిరెడ్డి ఉప్పల్ రెడ్డి (58) ఇద్దరు స్నేహితులు ఒకేరోజు శుక్రవారం గుండెపోటుతో మరణించగా మృతుల కుటుంబాలను డోర్నకల్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ శనివారం పరామర్శించి మృతదేహాలకు పూలమాలలు వేసి,నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, వోలాద్రి మల్లారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు,కడుదుల మధుకర్ రెడ్డి,ఉమేష్ రెడ్డి,సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ,సోషల్ మీడియా మండల ప్రధాన కార్యదర్శి మల్లెపాక మధు,సోషల్ మీడియా మండల వైస్ ప్రెసిడెంట్ మల్లం ప్రవీణ్,తండ రాములు,మంగి రామ్మూర్తి, రాచకొండ రామ్మూర్తి,మండల వైస్ ప్రెసిడెంట్ పులుసు చంద్రమౌళి,మద్దుల సుధాకర్ రెడ్డి,ఉప్పలయ్య, నాగయ్య,రాములు,వెంకన్న,మల్లయ్య, నాగయ్య,మంగి సంపత్,కృష్ణ,రమేష్,వెంకన్న పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ బరిలో నేను సైతం

## మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ఆశావాహులు డాక్టర్ శంకర్ నాయక్.

**కురవి, ఫిబ్రవరి 24 మన సాక్షి**



మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాను సైతం కాంగ్రెస్ పార్టీ టికెట్ కొరకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నానని ప్రముఖ డాక్టర్ శంకర్ నాయక్ వెల్లడించారు. శనివారం కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ కోసం తాను కూడా దరఖాస్తు చేసుకున్నారని ఎన్నికల్లో తనకు టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ క్రమంలో ఎంపిక గెలిస్తే చేయబోయే కార్యక్రమాలపై ఆయన మీడియా ద్వారా ప్రజలకు వెల్లడించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ అనేక ఎండుగా రాజకీయ పార్టీలు వారి రాజకీయ ఉన్నతి కోసం వాడుకుంటున్నారని ఇప్పటివరకు పరిశ్రమ నెలకొల్పేందుకు కృషి చేయడం లేదని బిజెపి పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు బయ్యారంలో మేలైన ఉక్కు రా మెటీరియల్ ఉందని అక్కడ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువకులకు ఉద్యోగం కలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇండస్ట్రియల్ సంస్థలు ఏర్పాటు చేసేందుకు సుముఖంగా గత ప్రభుత్వాలు లేకపోవడంతో మహబూబాబాద్ పార్లమెంట్ ను అభివృద్ధికి ఆ మన దూరంలో ఉంచారని తీవ్ర విమర్శలు చేశారు. అదేవిధంగా మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్నారని విషయం తెలిసింది అని ఆయనను ఎమ్మెల్సీ గా ఎన్నుకుని రాష్ట్రం గిరిజన శాఖ మంత్రిగా అవకాశం కల్పించాలని రాష్ట్ర నాయకులు బెల్లయ్య నాయక్ కు ఈ కార్ చైర్మన్ పదవిని కట్ట పెట్టాలని ఈ సందర్భంగా ఆయన ఏఐసీసీకి కోరారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం తీవ్రమైన ధన దాహానికి పాల్పడిందని అందుకే వారు ఓడిపోయారని ఉద్ఘటించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం గిరిజనులను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిందని విమర్శించారు.వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీని ప్రజలు బొంద పెట్టాలని సూచించారు.భద్రాచలంలో పేపర్ కంపెనీ బిల్ట్ పరిశ్రమను రి ఓపెన్ రీఓపెన్ చేస్తామని భీమా వ్యక్తం చేశారు.ట్రైబల్ ఎయిమ్స్ తరహాలో మెడికల్ కళాశాలను తీర్చిదిద్ది వాటిని అనుమతులను తీసుకొస్తామని అన్నారు.బిజెపి ప్రభుత్వం జీవో 3 వ్యతిరేకిస్తుంది.తాను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తే అభివృద్ధి అంటే చూపిస్తానని అన్నారు.

# కేంబ్రిడ్జి స్కూల్ ఆధ్వర్యంలో బాలింతలకు కిట్స్ పంపిణీ

**అందోలు, ఫిబ్రవరి 24, మనసాక్షి**



జోగిపేట కేంబ్రిడ్జి పాఠశాల ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉన్న బాలింతలకు శనివారం బేబీ మల్టీపర్పస్ స్ప్రే లను, బేబీ పేసిపియర్, ఫీడింగ్ బాటిల్ క్లీనర్ పంపిణీ చేశారు. హాస్పటల్ ఉన్న 40 మంది బాలింతలకు కిట్స్ లను అందజేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఆసుపత్రిలోని పేద బాలింతలు తమ బిడ్డలకు ఉపయోగపడే వస్తువులను అందజేయాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లు డాక్టర్ తేజ, నర్సింగ్ సూపరిండెంట్ బెర్న మ్మలు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట కేంబ్రిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ ఏ .విష్ణువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు ,డైరెక్టర్ వి. గోపాల్ రెడ్డి, ఇంచార్జ్ హెడ్ నర్స్ స్నుగుణమ్మ, ఫార్మసిస్ట్ నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి ఐ సి టి సి కౌన్సిలర్ నరసింహలతో పాటు విద్యార్థిని ఏ .వేద శ్రీరెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు గంటల విద్యుత్ అంతరాయం.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి24 మనసాక్షి :-**

నారాయణపేట పట్టణంలో చిల్డ్రన్స్ హాస్పిటల్ 11 కే వి ఫీడర్ మరమ్మత్తు పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని స్థానిక ఏఈ ముహమ్మద్ రఫీ తెలిపారు. ఎస్పీ కార్యాలయం నుండి స్థానిక కోర్టు వరకు హజికన్ పేట, రవి తేజ స్కూల్, ఓల్డ్ బస్ స్టాండ్ ఏరియా మున్సిపల్ కాంప్లెక్స్,ఇంద్ర భవన్ హోటల్ ఏరియా ,చిల్డ్రన్ హాస్పిటల్ వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు, సహకరించగలరని కోరారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి: అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**నారాయణపేటటౌన్,ఫిబ్రవరి 24 మనసాక్షి :-**




నారాయణపేట జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో తాగునీరు వేసవి ప్రణాళిక పై డీపివో, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు ఎంపీ పి లు, ఏఈలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మండలాలు, గ్రామాల వారిగా తాగునీటి సమస్య ను గుర్తించి, వెంటనే పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని దామరగిద్ద, మద్దూర్, కోస్గి, నారాయణపేట, మక్తల్, ఊట్కూర్, మాగనూరు, కృష్ణ, మరికల్, ధన్వాడ మండలాలలోని గ్రామాలలో బల్క్ నీటి సరఫరా జరుగుతుందా లేదా ? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ గ్రామాలలో తాగునీటి సమస్య ఉందో గుర్తించి వీలైనంత తొందరగా ఆ సమస్యను పరిష్కరించాలన్నారు.

దామరగిద్ద మండలంలోని ఏడు గ్రామాలు, ధన్వాడ మండలంలోని నాలుగు గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యను అక్కడి స్థానిక నీటి వనరులను వినియోగించుకొని పరిష్కరించాలని ఆయా మండలాల ఎంపీడీవోలు ఏఈలను ఆదేశించారు. తాగునీటి పైప్ లైన్ ఉన్నా.. కనెక్షన్లు ఇవ్వని ఇళ్ళు ఎన్ని? కనెక్షన్ లు ఉన్నా తాగునీటి సరఫరా జరగని గ్రామాలు ఎన్ని ? పైప్ లైన్ మరమ్మతులు చేయాల్సిన గ్రామాలు, కొత్త పైప్ లైన్ వేయాల్సిన గ్రామాలను గుర్తించి వాటికి భగీరథ ఏఈలతో టెక్నికల్ ఎస్టిమేట్లు వేయించి, గ్రామపంచాయతీ నిధులు, లేదా జనరల్ ఫండ్, ఎస్ ఎఫ్ సి నిధుల ద్వారా ఆయా సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఎంపీడీవోలను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

మార్చి రెండో వారం కల్లా సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించాలన్నారు. ఈ వేసవిలో జిల్లాలోని ఏ ఒక్క గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను చేపట్టాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా జరగకపోతే రిజిస్టర్లో నమోదు చేసి జిల్లా పంచాయతీ అధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ, ఎంపీడీవో, ఏఈలు, ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, మిషన్ భగీరథ డి ఈ, ఏఈలు, జిల్లాకు చెందిన ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు పార్లమెంటు స్థానం బీసీలు డిమాండ్.



**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 24 మనసాక్షి :-**

పాలమూరు పార్లమెంట్ స్థానం బీజేపీ పార్టీ ఎంపీ టికెట్ బిసిలకు కేటాయించాలని పలు బిసి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో బిసి సంక్షేమ సంఘం, బిసి ఐక్య వేదిక, బిసి సేన ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సిములు యాదవ్ మాట్లాడుతూ పాలమూరు పార్లమెంట్ నుండి బీజేపీ ఎంపీ టికెట్ బిసిలకు కేటాయించాలని పాలమూరు పార్లమెంట్ పరిధిలో 60శాతం బిసి ఓటర్లు ఉన్నారని బిసి అభ్యర్థికి ఎంపీ టికెట్ ఇస్తే కచ్చితంగా గెలిపించుకుంటామని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణ నాయకులకు ఎంపీ టికెట్ ఇవ్వడంతో బీజేపీ అధిష్టానం సామజిక వర్గాలను దృష్టిలో ఉంచుకొని బిసి అభ్యర్థికి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్య వేదిక నాయకులు రాములు, బిసి సేన నాయకులు బాలరాజ్ యాదవ్ ,వెంకట్ ముదిరాజ్,పలు బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అఖండ దీపం ప్రారంభోత్సవం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 24 మనసాక్షి**

అల్వాల్ పట్టణ పరిధిలోని దక్షిణ తిరుపతి గా పిలవబడి అతి పురాతన దేవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మాఘ పౌర్ణమి రోజున అఖండ దీపంను ప్రారంభించిన ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైన్చార్, ఆలయ సిబ్బంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు భక్తులు అఖండ దీపంలో నూనెను పోసి ఎప్పుడు వెలిగే విధంగా చూసుకోవాలని ఆలయ అధికారులకు తెలియపరిచారు. తదనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘు పంతులు, భక్తులు సురేందర్ రెడ్డి, శివ రామకృష్ణ, రామచంద్రరావు, రామారావు, రామ్, నరేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 24,మనసాక్షి:**



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్- ఖమ్మం-నల్లగొండ శాసనమండలికి జరగనున్న పట్టభద్రుల ఎన్నికలకు ముసాయిదా ఓటర్ జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 36926 ఓటు హక్కు నమోదు చేసుకున్నారు అని తెలిపారు. అందులో పురుషులు 20900, స్త్రీలు 16026 గా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో 29 ప్రదేశాలలో 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఓటర్లు ముసాయిదా ఓటర్ జాబితాను పరిశీలన చేసుకొని అభ్యంతరాలు తెలియజేయటానికి మార్చి 14వ తేదీ వరకు స్వీకరించి వచ్చిన అభ్యంతరాలు పరిష్కారం తదుపరి తుది ఓటర్ జాబితాను 4.4.2024 న ప్రకటిస్తామని ఆమె తెలిపారు.

## బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నేనావత్ రవి నాయక్

**నాచారం,ఫిబ్రవరి24,మన సాక్షి**



బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాచారం. కు చెందిన నేనావత్ రవి నాయక్ మూడవసారీ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ఉమాశంకర్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ మూడవసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులవ్వడానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, ,జిల్లా పార్టీ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయేరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజనుల పక్షాన హక్కుల సాధనకోసం పెద్ద ఎత్తున పోరాడతానని అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ముచ్చటగా మూడవసారి దేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ని గెలిపించడానికి గిరిజనులందరినీ ఏకం చేస్తానని రవి నాయక్, తెలిపారు

## బిజెపిలోకి భారీగా చేరికలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 24 మనసాక్షి**

దేశంలో మోడీ పాలనకు ఆకర్షితులై మహిళలు, యువత బిజెపిలో చేరుతున్నారు బిజెపి నేషనల్ ఇన్చార్జ్ ఉమెన్స్ పాలిటిక్స్ అండ్ రీసెర్చ్ కరుణ గోపాల్ పేర్కొన్నారు. శనివారం ఓల్డ్ నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ లో కరుణ గోపాల్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి, నేరేడ్మెట్ ప్రాంతానికి చెందిన దాదాపు 150 మంది మహిళలు, యువకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కరుణ గోపాల్ మాట్లాడుతూ దేశంలో మోడీ పరిపాలన కు ఆకర్షితులై స్వచ్ఛందంగా మహిళలు, యువకులు బిజెపి పార్టీలో చేరుతున్నారు. మళ్లీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పగ్గాలు చేపడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కుప్పు స్వామి, లయన్ విజయ్ కుమార్, లయన్ రాజా రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ ను సన్మానించిన సిపిఐ నాయకులు



**కంగ్టి, ఫిబ్రవరి 24, మన సాక్షి:-**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల తహసిల్దార్ గా బదిలీ పై వచ్చిన భాస్కర్ ను సిపిఐ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు ఆనంద్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. వెనుకబడిన నారాయణఖేడ్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అనుదీప్ మరియు సిపిఐ నాయకులు చిరంజీవి,అశోక్, లింగం,ఇసాక్,యాదవ రావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ దరఖాస్తుల గడవు పొడగింపు: ప్రిన్సిపల్ సుప్రియ

**దుబ్బాక, ఫిబ్రవరి 24, మనసాక్షి :**

ఆదర్శ మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు గడవు పొడిగించినట్లు లచ్చ పేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ తెలియజేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ... 2024-25లో 6వ తరగతి ప్రవేశాల తో పాటు 7 నుండి 10 తరగతుల లోని మిగిలిపోయిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. 02.03.2024 వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు,ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రవేశ పరీక్షకు ఓసి విద్యార్థులకు 200 రూపాయలు మరియు ఎస్సీ ,ఎస్టీ, బిసి ,%జుదీజ%,దివ్యాంగుల విద్యార్థులకు రూ 125 ఫీజు చెల్లించాలని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి విద్యార్థులు హాల్ టికెట్లు వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఆరో తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 7న ఉదయం10 గం.నుండి 12 గం.వరకు మరియు 7 నుండి 10 తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 7న మధ్యాహ్నం 2 గం.నుండి 4 గం.వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నూతన ఎంపీడీవో ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి,24, మన సాక్షి:-**

నాగిరెడ్డిపేట్ మండలానికి నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో పర్బన్న ను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ సేవలు అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో, ఎంపీపీ రాజ్ దాస్,మండల కో ఆప్షన్ షాహీద్ పాషా, నాయకులు,ఇమామ్ గులాం హుస్సేన్,విక్రమ్,మసూద్,కలీం, తదితరులు పాల్గొన్నారు.

## నియోజవర్గం సస్యశ్యామలంగా ఉండాలి..!

### ఘనంగా సాయి బాబా, మహంకాళి ఉత్సవాలు పాల్గొన్న ఎమ్మెల్యే “ కొత్త ”



**దుబ్బాక, ఫిబ్రవరి 24, మనసాక్షి :**

నియోజకవర్గ పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని సాయిబాబాను, మహంకాళి అమ్మవారిని వేడుకున్నట్లు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిఅన్నారు. శనివారం నియోజకవర్గంలోని కర్నాల్ పల్లి సాయిబాబా ఉత్సవాల్లో, దుబ్బాక మండలం రఘోతంపల్లి గ్రామంలో శ్రీ మహంకాళి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరైప్రత్యేక పూజలు చేశారు. ఇంతకుముందు ఆలయంలో హెూమం, కుమార్చన, హారతి తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దుబ్బాక నియోజకవర్గం లో పంటలు సమృద్ధిగా పండి రైతుల చిరునవ్వు చూడాలని, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని బాబాను, అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువలో పడి వృద్ధుడి మృతి

**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి,24, మన సాక్షి:-**



నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామ సమీపంలోని పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువలో ప్రమాదవశాత్తు కాలు జారిపడ్డ వృద్ధుడి లింగంపేట్ మండలంలోని ఎక్కపల్లి గ్రామానికి చెందిన తొర్రి కిషన్ (66) అనే వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎక్కపల్లి గ్రామానికి చెందిన తొర్రి కిషన్ అతని కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకోవడానికి వచ్చారు. ముందుగా పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ వద్ద వంటలు చేసుకొన్న అనంతరం అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం రాత్రి పోచారం ప్రాజెక్టు ప్రధానకాల్వ వద్ద తొర్రి కిషన్ కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి మద్యం మత్తులో ప్రమాదవశాత్తు కాలుజారి కాల్వ నీటిలో పడిపోగా, నీటి ఉధృతి ఎక్కువగా ఉండడంతో కాలువలో మునిగిపోయాడన్నారు. అతని ఆచూకీ కోసం ప్రధాన కాలువలో గాలించినప్పటికీ ఆచూకీ తెలియలేదని, శనివారం ఉదయం ప్రధాన కాలువలో గాలించగా ఆయన శవం లభ్యమైనదన్నారు. మృతుని కుమారుడు నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## శిష్య పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


**మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 24, మన సాక్షి:**



మిర్యాలగూడలోని రామచంద్ర గూడెంలో గల శిష్య ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. శనివారం 90 మంది విద్యార్థులు వివిధ వేషధారణలో హాజరై అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అలరించారు. విద్యాశాఖ మంత్రిగా సుహానా,కలెక్టర్ గా శ్రీవిద్య, జిల్లా విద్యాశాఖ అధికారిగా నవ్య, ఎంఈఓ గా వైష్ణవి, ప్రిన్సిపాల్ గా శివకుమార్, కరస్పాండెంట్ గా హర్షిత, డైరెక్టర్ గా అభిలాష్ రెడ్డి మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులుగా వారి పాత్రలో ఒరిగిపోయారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సెంటిమెంట్ జాన్స్, పాఠశాల చైర్మన్ శిష్య చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, పాఠశాలలో విద్యార్థులకు విద్యతోపాటు వారి సృజనాత్మకతను వెలికితీసే అందుకు అనేక కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాలలో అనేక రకాల టాలెంట్ టెస్ట్ లను నిర్వహిస్తూ, రానున్న తరాలకు అనుకూలంగా అత్యుత్తమైన విద్య విద్యార్థులకు బోధించడమే మా పాఠశాల లక్ష్యం అని కరస్పాండెంట్ శిరీష విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 24మన సాక్షి**



తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన నాటి నుంచి మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీకి వరుసగా దెబ్బమీద దెబ్బ తగులుతున్నాయని చేవెళ్ల నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. తాజాగా శంకర్‌పల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పొట్టాన్ని పొడుగోడు పొడుగోన్ని కొడితే.. పోశమ్మ కొట్టిందట.. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, నాయకులను పార్టీలో చేర్చుకొని హస్తం పార్టీని కోలుకోలేని దెబ్బకొట్టిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అదే గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటుందని భీమ్ భరత్ అన్నారు. ఓవైపు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, మరో వైపు బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతలతో పాటు గతంలో కాంగ్రెస్ లో ఉన్న నాయకులంతా తిరిగి సొంతగూటికి చేరుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేరికలకు సంబంధించి గేట్లు తెరవడంతో బీఆర్ఎస్ నేతలు, నాయకులంతా కాంగ్రెస్ పార్టీలో చేరిందుకు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో శనివారం ఆలంఖాన్ గూడ మాజీ సర్పంచ్ లు సౌమ్య వెంకటేష్, అనంత్ రెడ్డి లు భీం భరత్ సమక్షంలో తమ అనుచరులు 50 మంది కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా భీం భరత్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భీం భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీద నమ్మకంతో, అదే విధంగా తన మీద నమ్మకంతో పార్టీలో చేరుతున్న వారికి స్వాగతం అంటూ ఆయన వ్యాఖ్యానిస్తూ, పార్టీలో చేరుతున్న నాయకులు పాత కొత్త వారిని సమన్వయం చేసుకుంటూ పార్టీని ఇంకా బలోపేతం చేయాలని, అదే విధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ చేరికల కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్, బుచ్చిరెడ్డి, కృష్ణ, వెంకటయ్య, జైపాల్, కిషోర్, రామచందర్, రఘు, భరత్, శ్రీకాంత్, ప్రభాకర్, నర్సింలు, కిష్టయ్య, గోపాల్, శ్రీకాంత్, చందు, నితీష్ ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా ప్రదర్శన

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 మన సాక్షి :**



శాసనమండలి ఓటర్ల జాబితా ను శనివారం ప్రతీ పోలింగ్ బూత్ కార్యాలయం వద్ద నోటీసు బోర్డులను అంటించారు. మండలం పోలింగ్ కేంద్రాలలో రెవిన్యూ సిబ్బంది. బూత్ లెవల్ ఆఫీసర్ల సమక్షంలో ఓటర్ల జాబితా ను అంటించారు. దీంతో ఓటర్ల తమ ఓటు ఉందో లేదో కేంద్రాలకు వెళ్లి చూసుకుంటున్నారు. మండల తహశీల్దార్ గౌరీ శంకర్ మాట్లాడారు...ఎమ్మెల్సీ ఓట్ల జాబితా ను అన్ని పంచాయతీలలో పోలింగ్ కేంద్రాల వద్ద బోర్డు పై అంటించాలని సూచించామని పేర్కొన్నారు. ఓటర్ల లిస్టులో పేర్లు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 24 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాల నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. శనివారం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద నిర్మిస్తున్న నూతన జిల్లా ఆస్పత్రి భవనంలో కొనసాగుతున్న మెడికల్ కళాశాల వసతి, సౌకర్యాల పనులను పరిశీలించారు. నూతన జిల్లా ఆస్పత్రి భవనంలోని రెండో అంతస్తులో 50 మంది విద్యార్థులతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి ప్రారంభించాలని నిర్ణయించిన కలెక్టర్ అందుకు కావాల్సిన తరగతి గదులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ , ఉపన్యాసకుల గదులు, లైబ్రరీ, ల్యాబ్ లు, అడ్మిన్ బ్లాక్, అనాటమీ డిపార్ట్మెంట్, ఫిజియాలజీ, బయో కెమిస్ట్, ల్యాబ్ లు, లెక్చర్ హాల్స్, ప్రొఫెసర్స్ రూమ్స్, ట్యూటర్ రూమ్స్, డెమో రూమ్స్ ను పనులు ఎంత వరకు వచ్చాయని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గదులన్నింటిని తిరిగి పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను మరింత వేగిరం చేయాలని ఆదేశించారు.

# విద్యార్థులను ఆటోలలో ఎక్కించుకోరాదు సిఐ భగవంత్ రెడ్డి.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 24 మనసాక్షి :-**



జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం నారాయణపేట జిల్లా పరిధిలో ఉన్న స్కూలు కళాశాలల బస్సు, ఆటో డ్రైవర్లను పిలిపించి పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తమ ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను, కూలీలను ఎక్కించుకోరాదని ఆటోలలో కెపాసిటీ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలని ఎక్కువ మొత్తంలో ఎక్కించుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ఒకవేళ పరిమితికి మించి ప్యాసింజర్ ఎక్కించుకుంటే పట్టుకొని ఆర్టీవో గారికి అప్పగించడం జరుగుతుందని సిఐ గారు తెలిపారు. ముఖ్యంగా స్కూల్ విద్యార్థులను రవాణా చేసే ఆటోలలో విద్యార్థులను ఎక్కువ మొత్తంలో ఎక్కించుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడరాదని ఆటో డ్రైవర్లకు హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫాం ధరించాలని సూచించారు. అలాగే వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు ఆర్ సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవర్లు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని స్కూల్ ముందల రోడ్లపైనే వాహనాలు ఆపి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులను క్షేమంగా తమ ఇంటికి చేర్చాలని విద్యార్థులను ఇంటికి చేర్చే సమయంలో అసభ్యంగా ప్రవర్తించిన ఇబ్బందులకు గురిచేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 మన సాక్షి:**



కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాదొడ్డి మండలం లోని వివిధ గ్రామాలలో పర్యటించారు. వీరికి మండలం లో నాయకులు ఘన స్వాగతం పలికారు. పైనంపల్లి, గువ్వలగూడెం, నేలకొండపల్లి, బోదులబండ, కోరట్లగూడెం తదితర గ్రామాలలో పర్యటించారు. పలు శు భకార్యాలకు హాజరయ్యారు. పలువురును పరామర్శించారు. సత్యసాయి మందిరంలో జరిగిన వార్షికోత్సవం లో ప్రసాదొడ్డి– శ్రీలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. కోరట్లగూడెం లో సమ్మక్క–సారక్క ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య. కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కోడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు. బచ్చలకూరి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, గరిడేపల్లి రామారావు. –జెర్రిపోతుల సత్యనారాయణ, మేకల వెంకటేశ్వర్లు, లక్కం ఏడు కొండలు కడియాల నరేష్, వివిధ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

# లాస్య నందిత యాక్సిడెంట్ కేసు.. ఏం జరిగిందో చెప్పిన పీఏ ఆకాష్



కారు ప్రమాదంలో మృతి చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత పీఏ ఆకాష్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు. యాక్సిడెంట్ సమయంలో ఏం జరిగిందో అతడు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. యాక్సిడెంట్ సమయంలో తన మైండ్ బ్లాంక్ అయిందని ఆకాశ్ చెప్పాడు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి. లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. పటాన్‌చెరు ఓఆర్ఆర్‌పై రోడ్డు పక్కన రెయిలింగ్‌ను ఆమె ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. శుక్రవారం (ఫిబ్రవరి 23) తెల్లవారుజామున చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో కారు డ్రైవింగ్ చేస్తున్న పీఏ ఆకాష్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. అయితే ప్రమాదం ఎలా జరిగిందనే విషయం ఆకాష్‌కు తప్ప ఎవరికి తెలియదు. ఈ నేపథ్యంలో యాక్సిడెంట్ జరిగిన సమయంలో ఏం జరిగిందో అతడు వెల్లడించాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ స్పృహలోకి వచ్చిన ఆకాష్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. యాక్సిడెంట్ గురించి అతడు ఈ విధంగా వెల్లడించారు. ' సదాశివపేట దర్గా నుండి హైదరాబాద్ చేరుకున్నాం. లాస్య కారులో ఉన్న తన అక్క కూతుర్ని మరో కారులోకి ఎక్కించాం. లాస్య ఏదానా తిందాం అని అనటంతో హొటల్స్ వెతుక్కుంటూ వెళ్లాం. యాక్సిడెంట్ ఎలా జరిగిందో అర్థం కావట్లేదు. ఆ టైంలో నా మైండ్ బ్లాంక్ అయ్యింది.' అని ఆకాష్ వాంగ్మూలంలో పేర్కొన్నారు.

ఇక ఈ యాక్సిడెంట్‌లో ఆకాష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆకాష్ నిర్లక్ష్యపూరితంగా కారు నడపడం వల్లే లాస్య చనిపోయిందని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఆకాష్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. మేజిస్ట్రేట్ సమక్షంలో స్పృహలో ఉన్న ఆకాష్ వాం?గ్మూలం ఇచ్చాడు. ఇక ప్రమాదం జరిగిన తీరును స్థానిక డీఎస్పీ మీడియాకు వెల్లడించారు. ముందు వెళ్తున్న వాహనం ఢీకొట్టిన తర్వాత ఎమ్మెల్యే కారు కంట్రోల్ కాక ఓఆర్ఆర్‌పై లెఫ్ట్ సైడ్ రెయిలింగ్‌కు ఢీ కొట్టిందని చెప్పారు. ప్రమాదం కంటే ముందే కారు ముందు భాగం పగిలి కింద పడిపోయి ఉన్నాయన్నారు. నిర్లక్షంగా అతివేగంగా నడపడం వల్లే కారు ప్రమాదం జరిగిందని డీఎస్పీ చెప్పారు. లాస్య సోదరి నివేదిత ఫిర్యాదుతో ఆకాష్ మీద ఐపీసీ సెక్షన్ 304 ఏ కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

సదాశివపేటలోని ఓ దర్గాలో మొక్కులు చెల్లించడానికి ఎమ్మెల్యే లాస్య నందిత తన కుటుంబ సభ్యులతో వెళ్లారు. అక్కడి నుంచి తిరిగొచ్చి.. కుటుంబ సభ్యులను ఇంటి దగ్గర దింపిన తర్వాతే టిఫిన్ కోసం సంగారెడ్డి వైపు వెళ్లారని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. షామీర్ పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి లాస్య కారు ఎంట్రీ అయినట్టు పోలీసులు గుర్తించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇక శుక్రవారమే ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో లాస్య నందిత అంత్యక్రియలు పూర్తైన సంగతి తెలిసిందే.

# ఈ జిల్లాల్లో రెండ్రోజుల పాటు వర్షాలు



వాతావరణశాఖ తెలంగాణకు చల్లని కబురు చెప్పింది. నేడు, రేపు తెలంగాణలో వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు వాతావరణశాఖ అధికారులు. తెలంగాణపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రంలో అక్కడక్కడ వర్షపు జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే ఛాన్స్ ఉందని అన్నారు. ఈ అంచనాలు నిజమైతే.. ఎండ తీవ్రతతో సతమతమవుతున్న తెలంగాణ ప్రజలకు ఉపశమనం దక్కనుంది. మరోవైపు రాష్ట్రంలో గత మూడు రోజులుగా పగటిపూట ఉష్ణోగ్రతలు ఖమ్మం, నల్గొండ మినహా మిగిలిన ప్రాంతాల్లో సాధారణ స్థాయిలోనే నమోదవుతు న్నాయి. రాత్రిపూట ఖమ్మం, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సాధారణం కన్నా రెండు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి.

# తల్లిని పట్టించుకోని కొడుకు, కోడలికి జైలు శిక్ష

వృద్ధాప్యంలో తల్లిన పట్టించుకోని కొడుకు, కోడలికి భద్రచాలం కోర్టు జైలు శిక్ష విధించింది. చివరి దశలో వారి బాగోగులు చూసుకోకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. జైలుకు పంపించాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో పోలీసులు వారిని జైలుకు తరలించారు. దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి.

పిల్లల కోసం తమ సర్వస్వం దారపోస్తారు తల్లిదండ్రులు. వారు తమ జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండేందుకు ఎండా.. వాన లెక్క చేయకుండా కష్టపడి పోషిస్తారు. తమ కడుపు మాడ్చుకొని పిల్లల కడుపు నింపుతారు. తాము పాత బట్టలు వేసుకొని అయినా.. పిల్లలకు మాత్రం మంచి బట్టలు కొనిస్తారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తమ రెక్కలు ముక్కలు చేసుకుంటారు. అయినా.. చాలా మంది పుత్రరత్నాలు తలిదండ్రులను చులకనగా చూస్తారు. చిన్నప్పుడు తమను లాలించి.. పాలించిన తల్లిదండ్రులను వారి చివరదశలో అంటరానివారిగా చూస్తారు. వారికి ఓ పూట అన్నం పెట్టేందుకు వంతులేసుకుంటారు. మరికొందరైతే.. వారిని భారంగా భావించి వృద్ధాశ్రమాల్లోనూ చేర్పిస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలోనూ అటువంటి ఘటనే చోటు చేసుకుంది. కన్నతల్లి పోషణ బాధ్యత చూడాలనే ఓ కుమారుడికి, అతని భార్యకు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. దీంతో పోలీసులు వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన చుంచుపల్లి మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాంనగర్‌కు చెందిన వృద్ధురాలు ఊట్ల వెంకటరమణకు కుమారుడు రవిశంకర్, కోడలు నాగలక్ష్మి ఉన్నారు. వయసు మీదపడినా తన బాగోగులు చూడటం లేదని, కనీసం ఇంట్లోకి రానివ్వకుండా వేధిస్తున్నారని 2022లో కొత్తగూడెం కోర్టును వెంకటరమణ ఆశ్రయించింది. దీంతో తల్లిని ఇంటికి తీసుకెళ్లి బాగోగులు సక్రమంగా చూసుకోవాలని రవిశంకర్‌ను కొత్తగూడెం న్యాయమూర్తి ఆదేశించారు. ఆ తర్వాతా ఆయనలో ఎలాంటి మార్పురాలేదు. ఎప్పటిలాగే తల్లిని ఇంట్లోకి రాకుండా వేధింపులకు గురిచేస్తున్నారు.

# మారనున్న బేగంపేట రైల్వే స్టేషన్ రూపురేఖలు..

ప్రయాణికులకు ఎయిర్‌పోర్టు స్థాయి సౌకర్యాలు బేగంపేట రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ఎయిర్ పోర్టు స్థాయిలో సకల సౌకర్యాలు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. అందుకు సంబంధించిన అభివృద్ధి పనులను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రారంభించారు.అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కేంద్రం దేశవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. సకల సౌకర్యాలతో ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు పనులు ప్రారంభించారు. ఈ పథకం కింద హైదరాబాద్ నగరంలోని పలు రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారనున్నాయి. మలక్‌పేట్, ఉప్పుగూడ, మల్కాజిగిరి, హైటెక్‌సిటీ, హాఫీజ్‌పేట్, హైదరాబాద్ రైల్వేస్టేషన్లలో ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. బేగంపేట రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ. 26.55 కోట్లు కేటాయించినట్లు సికింద్రాబాద్ డివిజన్ డిప్యూటీ కమర్షియల్ మేనేజర్ మనోహర్‌రెడ్డి వెల్లడించారు. సుమారు రోజూ 16,648మంది వచ్చిపోయే ఈస్టేషన్‌కు ఎయిర్‌పోర్టు స్థాయి సౌకర్యాలు కల్పించాలని సౌత్ సెంట్రల్ రైల్వే నిర్ణయించింది. హైదరాబాద్ రైల్వే స్టేషన్‌కు రూ. 309 కోట్లు, ఎంఎంటీఎస్ స్టేషన్లకు రూ. 144.06 కోట్ల నిధులు కేటాయించారు. ట్రైన్ ప్రయాణికుల కోసం స్టేషన్లలో అత్యాధునిక మరుగుదొడ్లు, 12 మీటర్ల వెడల్పు ర్యాంపుతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, 2 లిఫ్టులు, ఎస్కలేటర్లు, ప్లాట్‌ఫామ్ మొత్తానికి షెడ్డు నిర్మాణం, స్టేషన్ బయట గ్రీనరీ, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ నిర్దేశాలకు అనుగుణంగా మురుగునీటి శుద్ధికి ప్లాంటు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు ఆగేలా అభివృద్ధి చేస్తున్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్ గౌడ్.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 24 మనసాక్షి :-**

భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా ఓబీసీ అధ్యక్షునిగా నియమించినందుకు బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ , రతంగ పాండు రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్ కి శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ పార్లమెంటు స్థానంలో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయమని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ గారు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిజెపిని గెలిపిస్తాయని తెలిపారు. బిజెపి పార్టీ మాత్రమే అట్టడుగు వర్గాలకు పెద్దపీట వేస్తుందని, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బిజెపిదే అని తెలిపారు.

# ఓటరు జాబితా సిద్ధం.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 24 మనసాక్షి :-**




జిల్లాలోని నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఓటరు జాబితాలను పారదర్శకంగా తయారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో డబుల్ డబుల్ ఓటర్లను పూర్తిగా తొలగించడం జరిగిందని, అలాగే పేరు, చిరునామా, పుట్టిన తేది వివరాలను సరి చేయడం జరిగిందని చెప్పారు. ఒకే ఓటరు పేరు రెండు పోలింగ్ కేంద్రాలలో ఉండ కుండా జాగ్రత్తగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్ల గురించి కలెక్టర్ వివరించారు. పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. నారాయణపేట నియోజకవర్గం లో 977 మంది, మక్తల్ నియోజకవర్గంలో 950 డబుల్ ఓటర్లను తొలగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజక వర్గంలో తొలగించిన ఓటర్ల లిస్టు ఇవ్వాలని ఆ నియోజకవర్గానికి చెందిన రాజకీయ పార్టీ నాయకుడొకరు కలెక్టర్ ను కోరారు. మక్తల్ తో పాటు నారాయణపేట నియోజకవర్గంలోనూ తొలగించిన డబుల్ ఓటర్ల లిస్టులను వచ్చే సమావేశంలో ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయా%శీ%క్ మిత్తల్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బొదిగల శ్రీనివాస్, రఘురామయ్య గౌడ్, యూసుఫ్ తాజ్, వెంకట్రాంరెడ్డి, శ్యామ్ చౌద్రి, ఎన్నికల విభాగానికి చెందిన రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అటవీ వ్యవసాయంపై శిక్షణ

**దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 24 మన సాక్షి :**

దమ్మపేట మండలంలోని పట్వారిగూడెంలో గిరిజనులకు అటవీ వ్యవసాయ పద్ధతులపై శనివారం. శిక్షణ ఏర్పాటు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఏవీ రామాంజనేయులు ఆధ్వర్యాన ఈ శిక్షణ ఇవ్వగా, జామాయిల్, పామాయిల్, జీడి,మామిడి, కుంకుడు తదితర పంటల సాగు, అందులో సాగుకు అవకాశమున్న అంతర పంటలు, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణమ్మ పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించు కోవాలని చూస్తున్నారు..!

**మాపై నింద మోపడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారు**

**మాపై ఆరోపణలు చేసిన వారిపై పోలసులకు పిర్యాదు చేస్తాం**

**సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు**



**దుబ్బాక, ఫిబ్రవరి 24,మనసాక్షి :**

పట్టణం లోని పాత ఫిషరీస్ కార్యాలయ స్థలం విషయంలో తమపై వచ్చిన ఆరోపణలలో ఏ మాత్రం నిజం లేదని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ లక్ష్మణ్ అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కౌన్సిల్ సభ్యులతో కలిసి వారు మాట్లాడుతూ... 2022 సంవత్సరం లో పాత ఫిషరీస్ కార్యాలయం మార్చిన తర్వాత కార్యాలయ స్థలాన్ని మున్సిపాలిటీకి అప్పగిస్తూ అప్పటి అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ తమకు లీగల్ గా లెటర్ ఇచ్చారని తెలిపారు.అలాగే పాత ఫిషరీస్ కార్యాలయం అనుకొని వెనకాల ప్రభుత్వానికి సంబంధించిన భూమి ఉందన్నారు.సిద్దిపేట మున్సిపాలిటీకి కలెక్టర్ కార్యాలయం ద్వారా ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారు అప్పగించిన స్థలానికి ఫెన్సింగ్ కూడా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేయించామని తెలిపారు.అయితే ఈ స్థలం వెనకాల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కుల సంఘాల పేరుతో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.ఈ విషయంపై ఇప్పటికే ఎమ్మార్వో ఆర్డీవో కార్యాలయాలలో ఫిర్యాదు చేశామని, స్థలంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.అయితే నిన్న తనతో పాటు ఓ కౌన్సిలర్ స్థలాన్ని కబ్జా చేస్తున్నట్టుగా కొన్ని వార్తాపత్రికలు వార్త ప్రచురించాయని..... అవి పూర్తిగా అవాస్తవాలని తెలిపారు.తమపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. గత 20 సంవత్సరాలు సిద్దిపేట మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా చైర్మన్ గా పని చేశానని...... ఇప్పటివరకు అలాంటి ఆరోపణలు తనపై లేవని గుర్తు చేశారు.ఇప్పటికైనా తమపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారు మానుకోవాలని లేకపోతే చట్ట ప్రకారం వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సెయింట్ మేరీ హై స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్

**దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 24 మన సాక్షి :**



స్థానిక సెయింట్ మేరీ హై స్కూల్ నందు పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ సాజు ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు దాదాపు 100 వరకు సైన్స్ ప్రాజెక్టను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ కీసర లక్ష్మీ , మరియు హై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఉషారాణి మరియు సిబ్బంది విచ్చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి స్థానికంగా ఉన్న అన్ని పాఠశాల నుంచి విద్యార్థులు హాజరు కావడం జరిగింది పాఠశాలలోని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కూడా సందర్శించి విద్యార్థులను మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మా ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి వచ్చిన ఎంఈఓ కి మరియు ఇతర పాఠశాల అధ్యాపకులు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది

# భీమ్ భరత్ ను కలిసిన బిఆర్ఎస్ కౌన్సిలర్ దంపతులు

**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 24: (మన సాక్షి):**



చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి లను శనివారం శంకర్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ రెండవ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ దంపతులు నగరంలోని భీమ్ భరత్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కౌన్సిలర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎజాస్, మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, పెంటారెడ్డి, మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్ ఉన్నారు.

# జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన 'మను చౌదరి '

**దుబ్బాక, ఫిబ్రవరి 24, మనసాక్షి :**



సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ కుటుంబ సమేతంగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగ్రవాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్ లు స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు సిబ్బంది. కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి వాటి త్వరగా పరిష్కరించుటకు సంబంధిత జిల్లా అధికారులతో ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు, అన్ని మౌలిక వసతులు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరైన మోటివేషన్ ఇప్పించి కార్పొరేట్ స్థాయికి మించి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు.

# మరకత శివాలయంలో టాలీవుడ్ సినీ నటుడు టార్జాన్ ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 24: (మన సాక్షి):**



శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మాఘ పూర్ణిమ శనివారం టాలీవుడ్ సినీ నటుడు టార్జాన్ (లక్ష్మీనారాయణ) వనజ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ప్రధాన పూజారులు ప్రమోద్, సాయిశివ టార్జాన్ కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సదానందం గౌడ్, టార్జాన్ కు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. టార్జాన్ మాట్లాడుతూ మరకత శివాలయాన్ని ఒక్కసారి దర్శించుకుంటే వంద రెట్లు దర్శించుకున్నట్లు అని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ వైస్ చైర్మన్ హనుమంతు, విక్రమ్, భానుశ్రీ ఉన్నారు.



# ఎమ్మెల్యే శంకర్ మొదటి నెల జీతం పెన్షనర్స్ కొసం.

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, ఫిబ్రవరి 24, మనసాక్షి :**

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ఔన్నత్యాన్ని చాటారు. తన మొదటి నెల వేతనాన్ని షాద్ నగర్ తాలూకా రిటైర్డ్ ఉద్యోగస్తుల పెన్షనర్స్ సంఘానికి ఇస్తానని హామీ ఇచ్చిన విధంగానే శనివారం ఉదయం సదరు సంఘం నాయకులు సరాపు జగదీశ్వర్, రామారావు, జనార్ధన్ తదితరుల చేతుల మీదుగా 1,50,000 చెక్కు అందజేశారు. సంక్షేమ సంఘానికి తన వంతు కృషిగా డబ్బులు అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన తర్వాత పెన్షనర్స్ అసోసియేషన్ తరపున తనకు సన్మానం చేసిన రోజు సంఘం కష్ట నష్టాలను వినడం జరిగిందని, వెంటనే వారికి తన వేతనంలో డబ్బు ఇస్తానని చెప్పినట్టు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఉద్యోగులు అభినందించి సన్మానించారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి..!

**- దుబ్బాక మెజిస్ట్రేట్ తరుణి**

**దుబ్బాక, ఫిబ్రవరి 24, మనసాక్షి:**



ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాల్యవివాహాలు చేయవద్దని దుబ్బాక మేజిస్ట్రేట్ వి. తరుణి అన్నారు. శనివారం దుబ్బాక పట్టణంలోని నీలకంఠ భజన మండలి భవన్ లో విద్యార్థులకు, ప్రజలకు, యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి విద్యార్థికి న్యాయ సహాయానికి సంబంధించిన అవగాహన ఉండాలని తెలిపారు. ఇటీవల సైబర్ నేను కాదు ఎక్కువయ్యారని వారు చెప్పే మాటలు విని మోసపోవద్దని అన్నారు. బాలికలకు వివాహ వయసు వచ్చిన తర్వాతనే పెళ్లి చేయాలని అన్నారు. యుక్త వయసులో వివాహాలు చేస్తే బాలిక నానా ఇబ్బందులు పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్సై గంగరాజు, పోలీస్ సిబ్బంది రాంజీ, రాణి తోపాటు విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ బెల్టులు ప్రదానం



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, ఫిబ్రవరి 24, మనసాక్షి :**

షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్ లో గల యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో విద్యార్థులకు బెల్టులు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ పాల్గొని విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయవిజ్ఞాన సదస్సు.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 24 మనసాక్షి :-**




నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మొగుదుంపూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ కే.లక్ష్మీపతి గౌడ్, డి.దత్తాత్రేయ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం అందరికి సమాన అవకాశాలు కల్పించిందన్నారు. ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలందరు తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు వివిధ ప్రభుత్వ పథకాలు, అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ ఆడది అభాల కాదు ఆదిశక్తి, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, వరకట్న వేదింపులు, సఖి సెంటర్, ఓల్డ్ ఏజ్ హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామా స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ భాస్కర్, గ్రామా సర్పంచ్ , సఖి సెంటర్ క్రాంతి, పోలీస్ అధికారి,పార లీగల్ వాలంటీర్స్,అంగన్వాడీ టీచర్లు, ఆషా కార్యకర్తలు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మాఘ పౌర్ణమి వేడుకలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 24 మనసాక్షి**



మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారికి 230 కిలోల చెఱుకు గడలతో అలంకరణ గావించిన అలంకారాల బ్రహ్మ, ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వేంకట రమణా చార్యులు.

ఈ మేరకు వారు మాట్లాడుతూ స్వామివారి నామమే మధురం వారి నామానికి మించిన మధురం ఈ జగత్తునలేదనేది జగమెరిగిన సత్యం అన్నారు.

చెఱుకుగడను ఎక్కడ ముట్టినా కూడా తీయదనం వస్తుంది. స్వామివారి నామము అంతకన్నా మధురం ఈ రెండు కలిసి నేటి శనివారం భక్తులకు దర్శనమిచ్చిన ఆనంద్ బాగ్ శ్రీనివాసుడు. మాఘ పౌర్ణిమ, శనివారం రెండు కలిసి రావడంతో దేవాలయానికి ఉదయం ఉండే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాటు చేశామని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హైకోర్టు పీపీ నాగేశ్వరరావు ను కలిసిన కృష్ణరావు.

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 మన సాక్షి:**



తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ పీపీ పల్లెం నాగేశ్వరరావు ను మోటాపురం కు చెందిన పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైద్రాబాద్ లోని తన నివాసంలో కలిసి హైకోర్టు పీపీ గా నియమితులైన సందర్భంగా కలిసి ఘనంగా సన్మానించారు. తన సొంత గ్రామమైన సూర్యాపేట జిల్లా, కోదాడ మండలం లోని తొగరాయి లో చేపట్టనున్న పలు సేవా కార్యక్రమాలకు హాజరు కావాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట రియల్టర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రంగిశెట్టి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.